స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 45 | శనివారం, 4 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 45 | SATURDAY, JULY 4, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## పన్నుల వసూళ్లే పనితీరుకు కొలమానం కాదు

- ఆదివాసీ, మారుమూల గ్రామాలకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలి
- 16వ ఆర్థిక సంఘం సిఫార్సుల్లో రాష్ట్రాల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి
- జాతీయ వర్క్‌షాప్‌లో కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వ తరఫున మంత్రి సీతక్క విజ్ఞప్తి

2

# రూ.8,21,651 కోట్ల అప్పులు చేసింది మీరు కాదా?



- రెండున్నరేళ్లలో రూ.2.08 లక్షల కోట్లు చెల్లించాం
- బీఆర్ఎస్ చేసిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయి
- చేసిన అప్పులు తక్కువ చేసి చూపేందుకు కేటీఆర్, హరీశ్ ప్రయత్నం
- అబద్ధాల ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టొద్దు
- కేసీఆర్, హరీశ్‌రావులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర విమర్శలు

హైదరాబాద్, జులై 3 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బీఆర్ఎస్ నేతలు హరీ ష్‌రావు, కేటీఆర్ చేస్తున్న విమర్శలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘాటుగా బదులిచ్చా రు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల ఊబిలోకి నెట్టిందని, మొత్తం రూ. 8,21,651 కోట్ల అప్పుల భారాన్ని తెలంగాణపై మోపిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్ప డిన తర్వాత కేవలం రెండున్నరేళ్లలోనే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి రూ.2,08,681 కోట్లను చెల్లించామని వెల్ల డించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాల యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశం లో మాట్లాడిన ఆయన, అబద్ధాలను ప్రచార అస్త్రా లుగా మార్చుకుని బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తు న్నారని మండి పడ్డారు. ప్రజలే ఎవరి స్థాయి ఏమి టో ఇప్పటికే నిర్ణయించారని, వ్యక్తి స్థాయిని పుట్టు క కాదు.. ప్రజాజీవితంలో పోషించే పాత్ర నిర్ణయి స్తుందని కేటీఆర్, హరీష్‌రావులకు చురకలు అంటించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల్లో తీసుకు న్న రుణాలతో పాటు కార్పొరేషన్ల పేరుతో ప్రభుత్వ హామీపై తీసుకున్న అప్పులు, డిస్కంల బకాయిలు, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, ఇతర ఆర్థిక బాధ్యత లు అన్నీ కలిపి రాష్ట్రంపై రూ.8.21 లక్షల కోట్ల భారాన్ని మోపిందన్నారు. ఈ వివరాలన్నీ ప్రభుత్వ రికార్డు ల్లో ఉన్నాయని, అసెంబ్లీ సాక్షిగా అప్పులపై శ్వేతపత్రం కూడా విడుదల చేశామని గుర్తు చేశా రు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలు కేవలం రూ.3 లక్షల కోట్లే అప్పులు చేశామని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రిజర్వ్ బ్యాంకు ద్వారా ప్రభుత్వ ఖాతాల నుంచి చెల్లించిన వేల కోట్ల రూపాయల అప్పులు దేనికి సంబంధించినవో బీఆర్ఎస్ నేతలే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగు తోందని భట్టి స్పష్టం చేశారు. ఉద్యోగులకు నెల నెలా జీతాలు, రైతు భరోసా, సామాజిక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటినీ సమర్థంగా అమలు చేస్తూనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 నుంచి 10.5 శాతం వరకు అధిక వడ్డీతో తీసుకున్న రుణాలను డెట్ రీస్ట్రక్చరింగ్ మిగతా 2లో..

## పోలీసు శాఖలో కొలువుల జాతర

### 5,000 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వ ఆమోదం

- 200 ఎస్సై పోస్టులు, 3,697 సివిల్, 1,052 ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్ల భర్తీకి త్వరలో నోటిఫికేషన్




హైదరాబాద్, జూలై 3 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 5 వేల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఆమో దం తెలిపింది. ఇందుకు సం బంధించి ఆర్థిక శాఖ ఉత్తర్వు లు జారీ చేసింది. పోలీసు శాఖలో ఖాళీల పరిస్థితి, శాఖ అవసరాలు, ఆర్థిక భారం తదితర అంశాల ను పరిశీలించిన అనంతరం నియామకాలకు పచ్చజెండా ఊపింది. భర్తీ చేయనున్న 5,000 పోస్టుల్లో సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్ 148, ఆర్మ్డ్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ 14, తెలంగాణ స్పెషల్ పోలీస్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ 12, ఎస్ఏఆర్ సీపీఎల్ సబ్ ఇన్‌స్పెక్టర్ 3, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ 23 పోస్టులు ఉన్నాయి. అలాగే, సివిల్ కానిస్టేబుల్ 3,697, ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ 1,052, ఎస్ఏఆర్ సీపీఎల్ కానిస్టేబుల్ 24, డ్రైవర్ కానిస్టేబుల్ 20, మెకానిక్ కానిస్టేబుల్ 7 పోస్టులు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక మండ లి ద్వారా ఈ పోస్టులను నేరుగా భర్తీ చేయనున్నారు. ఇందుకోసం సంబంధిత శాఖల నుంచి స్థానిక కేడర్ వారీగా ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, విద్యార్హతలు తదితర సమాచారాన్ని సేకరించి, వీలైనంత త్వరగా నియామక నోటిఫికేషన్‌తో పాటు పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేయాలని ఆర్థిక శాఖ ఆదేశించింది. ఈ నిర్ణయంతో పోలీసు ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేలాది మంది అభ్యర్థులకు ఊరట లభించింది.

# మీరు చేసిన అప్పులు రూ.8 లక్షల కోట్లు





- లెక్కలపై కెటిఆర్, హరీశ్‌రావు సమాధానం చెప్పాలి
- నేను చెప్పిన లెక్క తప్పని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా
- బహిరంగ చర్చకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా?
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌కు చేరుకుని సవాల్‌కు కట్టుబడి ఉన్నానని వెల్లడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ అప్పులపై సోమాజీగూడ ప్రె స్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు సాయంత్రం ప్రెస్‌క్లబ్‌కు వ చ్చారు. శుక్రవారం ఉదయం కేసీఆర్, కేటీఆ ర్, హరీశ్‌కు ఆయన సవాల్ విసిరారు. సా యంత్రం 5గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ కు వస్తానని చెప్పారు. ఈ మేరకు మంత్రి జూ పల్లి శుక్రవారం సాయంత్రం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే ప్రెస్‌క్లబ్‌కు వచ్చానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కోసం ఎదురుచూస్తున్నానని తెలి పారు. తాను వెనుకడుగు వేసి పారిపోయే వ్య క్తిని కానన్నారు.. 'కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రా వుకు 4 పేజీల చొప్పున లేఖలు రాశా. ముగ్గు రికీ వాట్సాప్‌లోనూ ఆధారాలతో లేఖలు పం పించా. రూ.4.17 లక్షల కోట్ల అప్పు అంటూ హరీశ్ రిటర్న్ లేఖ పంపారు. రూ.8.21 లక్షల కోట్ల అప్పు అని లేఖలో చెప్పా. పారిపోవడం మా ఇంటావంటా లేదు. ప్రశ్నలకు సమాధా నం చెప్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నా రు. లేఖలో తాను ప్రస్తావించినవి అబద్ధాలని నిరూపించ గలరా అని మంత్రి ప్రశ్నించారు. తాను చెప్పినవి మిగతా 2లో..

# కాదు.. మేం చేసింది రూ.4 లక్షల కోట్లే..

- లెక్కలకు కట్టుబడి ఉన్నాం.. మేం బహిరంగ చర్చకు సిద్ధం
- సవాల్‌కు నిలబడలేని మంత్రి జూపల్లి కృష్ణారావు దమ్ముంటే రాజీనామా చేయాలి
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రికి బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు లేఖ
- బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం
- అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు
- పూటకో మాట.. రోజుకో అడ్రస్‌లా జూపల్లి తీరు
- విమర్శలు గుప్పించిన బిఆరఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

బీఆరఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చే స్తోందని మాజీ మంత్రి, బీఆరఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు.. ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశా రు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్ర సంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు స హా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వా ట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు. హరీశ్‌రా వు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బీ ఆరఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో తీసుకు న్న రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని అ సెంబ్లీలో వివరిం చినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటిం చానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్ర భుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూ న్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసిన ట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో మిగతా 2లో..



## రాష్ట్ర రోడ్లకు మహర్దశ

- ఈ జూలై నెలలో 10 ప్యాకేజీల పనులు ప్రారంభం
- నల్లగొండ-మహబూబ్ నగర్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలి
- వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు
- 6న కరీంనగర్ జిల్లా హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన
- హై కోర్టు భవనం,ఉస్మానియా ఆసుపత్రి డిసెంబర్ కల్లా పూర్తి కావాలి
- టిమ్స్,నిమ్స్,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పూర్తి చేయండి
- ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్, కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలి
- ఆర్అండ్‌బి అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

2లో..

## రాయలసీమకు కొత్త శకం

- జిందాల్ రాకతో మనదిక ఉక్కు రాష్ట్రం: సీఎం
- గ్రీన్ ఎనర్జీతో తొలి గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఇదే
- సీమలోని ఖనిజాలతో ఇక్కడ సంపద సృష్టి
- రతనాల సీమ చేస్తానని చెప్పా.. అన్నట్టే స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్స్‌కు శ్రీకారం
- రూ.లక్ష కోట్లతో మదనపల్లెలో గ్లోబల్ హార్టీకల్చర్ హబ్
- 11.50 లక్షల కోట్ల పెట్టుబడుల్లో సీమకే రూ.4.58 లక్షల కోట్లు రాక
- 9 లక్షల ఉద్యోగాల్లో సీమకు 3.50 లక్షలు
- కడప జిల్లా జమ్మలమడుగులో జిందాల్ స్టీల్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన
- విజయనగరంలో జిందాల్ ఇండస్ట్రియల్ పార్కుకు భూమిపూజ



2లో..



## దేశంలో తొలిసారి..

- ఈ-వేలంలో విమానాన్ని విక్రయించిన ఈడీ
- ఫాల్కన్ పోంజీ కేసు నిందితుడు అమర్‌దీప్‌కుమార్‌కు చెందిన విమానం వేలం
- హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్800ఏ విమానం వేలం
- ఆక్షన్‌లో విమానాన్ని రూ.3 కోట్లకు విక్రయం

హైదరాబాద్, జులై 3 (వార్త వేదిక సూర్య):

దేశంలోనే తొలిసారి ఓ కేసులో జప్తు చేసిన విమానాన్ని అధికారులు వేలం వేశారు. హైదరాబాద్ జోనల్ కార్యాలయానికి చెందిన అధికారులు 'హాకర్ 800ఎ' రకానికి చెం దిన విమానాన్ని ఎంఎస్‌టీసీ సంస్థ ద్వారా రూ.3కోట్లకు బహిరంగ వేలంలో విక్రయిం చారు. విమానం విక్రయంతో వచ్చిన సొమ్మును ఈడీ మిగతా 2లో..

2 యాదాద్రి భువనగిరి GENERAL NEWS
https://epaper.vaarthavedhikasurya.com
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం 4 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 45
Follow:

## దేశంలో తొలిసారి..

(మొదటి పేజీ తరువాయి)

బాధితులకు చెల్లించనుంది. ఫాల్కన్ స్కామ్‌లో నిందితులు దేశవ్యాప్తంగా 7056 మంది డిపాజిటర్ల నుంచి దాదాపు రూ.4215 కోట్లు సేకరించారు. మోసం వెలుగులోకి వచ్చే సరికి 4065 మంది డిపాజిటర్ల నుంచి దాదాపు రూ.792 కోట్ల వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ స్కామ్‌కు సూత్రధారి అయిన ఫాల్కన్ గ్రూప్ సీఎండీ అమర్‌దీప్ కుమా ర్, క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంస్థతో పాటు ఇతరులపై ఈడీ గట్టి నిఘా పెట్టింది. దర్యాప్తులో భాగంగా 2025, మార్చి 7న ఈడీ హైదరాబాద్ జోనల్ అధికారులు శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిందితు డికి చెందిన హాకర్ 800ఎ విమానాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు లో సహ నిందితులైన సందీప్ కుమార్, శరద్ చంద్ర తోష్ని వాల్, ఆర్యన్ సింగ్ ఛాబ్రా నిందితుల ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. విమానాన్ని సీజ్ చేసిన తర్వాత, ఈడీ చట్టపరమైన అనుమతులను తీసుకుంది.

## పన్నుల వసూళ్లే పనితీరుకు కొలమానం కాదు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

గ్రామ పంచాయతీల పనితీరును కేవలం పన్నుల వసూళ్లు, సొంత ఆదాయ వనరుల ఆధారంగా మాత్రమే అంచనా వేయడం స [illegible] మంజసం కాదని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత, పారిశుధ్యం, పారదర్శకత, డిజిటల్ పాలన, ప్రజల భాగస్వామ్యం, గ్రామాభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర వంటి అంశాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరారు. ఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధ్యక్షతన జరిగిన 16వ ఆర్థిక సంఘం జాతీయ వర్క్‌షాప్‌లో తెలంగాణ ప్రభుత్వ అభిప్రాయాలను మంత్రి సీతక్క సవివరంగా వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్‌తో పాటు వివిధ రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గ్రామీణ స్థానిక సంస్థలకు పనితీరు ఆధారిత గ్రాంట్లు ఇవ్వాలన్న ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం స్వాగతిస్తున్నప్పటికీ, దేశవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలను ఒకే కొలమానంతో అంచనా వేయడం వల్ల వెనుకబడిన ప్రాంతాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన, షెడ్యూల్డ్ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, భౌగోళికంగా క్లిష్ట పరిస్థితులు ఉన్న ప్రాంతాల్లో సొంత ఆదాయ వనరులు చాలా పరిమితంగా ఉంటాయని, అలాంటి పంచాయతీలకు ప్రత్యేక నిబంధనలు, అదనపు వెసులుబాట్లు కల్పించాలని కేంద్రాన్ని కోరారు. అభివృద్ధిని ప్రజల ఆర్థిక సామర్థ్యంతో ముడిపెట్టడం సరికాదని, వెనుకబడిన ప్రాంతాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకునే విధానమే సమాన అభివృద్ధికి దోహదపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అనేక గ్రామ పంచాయతీల జనాభా తక్కువగా ఉండటం, స్థానికంగా ఆదాయ వనరులు లేకపోవడం వల్ల పన్నుల రూపంలో పెద్దగా ఆదాయం సమకూరదని మంత్రి వివరించారు. అయినప్పటికీ ప్రజలకు అన్ని రకాల సేవలను అందించాల్సిన బాధ్యత మాత్రం స్థానిక సంస్థలపైనే ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల ఆదివాసీ, గిరిజన, షెడ్యూల్డ్ కులాల జనాభా అధికంగా ఉన్న గ్రామ పంచాయతీలు, మండల స్థాయి స్థానిక సంస్థలకు పనితీరు గ్రాంట్ల అర్హతలో ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని 62 గ్రామ పంచాయతీల్లో న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్‌లో ఉండటంతో ఎన్నికలు నిర్వహించలేకపోయిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి నిధులు నిలిపివేయడం వల్ల ప్రజలే నష్టపోతున్నారని మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలు ఆలస్యం కావడానికి గ్రామ ప్రజలు కారణం కాదని, కోర్టు ఆదేశాల వల్ల ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అలాంటి గ్రామాలకు నిధుల విడుదల కొనసాగించేలా నిబంధనలు రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అందువల్ల గ్రామసభల నిర్ణయా లకు అనుగుణంగా ఖర్చు చేసుకునే అన్‌టైడ్ బేసిక్ గ్రాంట్లను తగ్గించకుండా కొనసాగించా లని సూచించారు. గ్రామాల స్వయం నిర్ణయాధికారాన్ని బలోపేతం చేసే విధంగా ఆర్థిక సంఘం సిఫార్సులు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. డిజిటల్ గవర్నెన్స్‌ను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా స్వాగతిస్తోందని మంత్రి తెలిపారు. ఈ-గ్రామ్ స్వరాజ్, పీఎఫ్ఎంఎస్ వంటి వ్యవస్థల అమలుకు మారుమూల గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం, శిక్షణ పొందిన సిబ్బంది, సాంకేతిక మౌలిక వసతులు లేకపోవడం ప్రధాన సమస్యగా ఉందన్నారు. ఈ లోటుపాట్లను కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. భౌగోళికంగా క్లిష్టమైన ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందించడానికి సాధారణ ప్రాంతాల కంటే అధిక వ్యయం అవుతుందని మంత్రి సీతక్క వివరించారు. అలాంటి ప్రాంతాలకు నిధుల కేటాయింపులో ప్రత్యేక వెయిటేజ్ ఇవ్వాలని, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు, స్థానిక అవసరాలు, సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకునే విధంగా 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు ఉండాలని సూచించారు.

# రూ.8.21లక్షల కోట్లు అప్పులు చేసింది మీరు కాదా?

(మొదటి పేజీ తరువాయి)




ద్వారా పునర్వ్యవస్థీకరించామని, దీంతో 2025-26 నుంచి 2031-32 మధ్య చెల్లించాల్సిన రూ.34,058 కోట్ల రుణభారాన్ని రూ.11,915 కోట్లకు తగ్గించి రాష్ట్రానికి రూ.22,142 కోట్ల మేర ఆదా కల్పించామని వెల్లడించారు. ఇదే బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్వహణకు నిదర్శనమన్నారు. ప్రతిపక్షాలపై విమర్శలు కొనసాగించిన భట్టి విక్రమార్క, ఒకవైపు కేసీఆరే మళ్లీ అధికారంలోకి వస్తారని చెబుతూనే, మరోవైపు ముఖ్యమంత్రి, మంత్రులకు సవాళ్లు విసరడం ఏమిటి? మధ్యలో మీ పాత్ర ఏమిటి? అని హరీష్‌రావు, కేటీఆర్‌ను ప్రశ్నించారు. అబద్ధాలను పోగేసి గోబెల్స్ ప్రచారం చేయడం తప్ప ప్రజలకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. రాష్ట్ర ప్రతిష్టను దృష్టిలో పెట్టుకుని ఇప్పటివరకు సంయమనం పాటించామని, కానీ సోషల్ మీడియా వేదికగా నిరంతరం విషప్రచారం జరుగుతుండటంతో నిజాలను ప్రజల ముందుంచాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. సింగరేణి సంస్థపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను కూడా భట్టి తీవ్రంగా ఖండించారు. 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. సింగరేణిలో అత్యాధునిక జియో-ఫెన్సింగ్ భద్రతా వ్యవస్థ ఉండటంతో ఒక్క కేజీ బొగ్గు కూడా అక్రమంగా బయటకు వెళ్లే అవకాశం లేదన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాల ఆరోపణలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని, సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సింగరేణి విజిలెన్స్ డైరెక్టర్‌ను ఆదేశించినట్లు వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కోయగూడెం, సత్తుపల్లి-3 వంటి కీలక బొగ్గు బ్లాకులను సింగరేణికి దక్కకుండా చేసి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిందని ఆరోపించారు. సంక్షేమ హాస్టళ్లపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కూడా భట్టి తిప్పికొట్టారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థుల డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను సంవత్సరాల తరబడి పెంచలేదని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని గణనీయంగా పెంచి ప్రతి నెలా సమయానికి నిధులు విడుదల చేస్తోందన్నారు. నాణ్యమైన యూనిఫాంలు, షూస్, పుస్తకాలను పారదర్శక టెండర్ల ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పారు. గతంలో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే ఇప్పుడు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. చివరగా ప్రతిపక్షాలకు భట్టి విక్రమార్క సవాల్ విసురుతూ, అబద్ధాల ప్రచారాన్ని పక్కనబెట్టి శాసనసభకు వచ్చి వాస్తవాలపై చర్చించాలన్నారు. పదేళ్ల పాలనలో చేసిన అప్పులు, ఆర్థిక విధ్వంసంపై కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆస్తులను కాపాడటం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ప్రజా ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలను ముందుకు పెట్టి అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలు క్షమించరని హెచ్చరించారు.

# రాయలసీమకు కొత్త శకం

కడప, జూలై 3 (వార్త వేదిక సూర్య):

రాయలసీమకు నవశకం మొదలైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జిందాల్ స్టీల్ ప్లాంట్ రాకతో ఏపీ ఉక్కు రాష్ట్రంగా అవతరించనున్నదని తెలిపారు. కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో శుక్రవారం స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులను కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, సంస్థ చైర్మన్ సజ్జన్ జిందాల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో తలపెట్టిన జిందాల్ ఇండస్ట్రియల్ పార్కు కోసం వర్చువల్‌గా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... రాయలసీమ చరిత్రలోనే ఇది ఒక మైలురాయి అని, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అందరి కల ఈరోజు నిజమైందని అన్నారు. ఇక్కడ లభించే ఖనిజ సంపదను ఇక్కడే సంపద సృష్టికి వినియోగిస్తామని ప్రకటించారు. ''జిందాల్ సంస్థ ఇప్పటికే దేశవ్యాప్తంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టింది. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను మీ రెండో నివాసం చేసుకుని పెట్టుబడులు పెట్టాలని సజ్జన్ జిందాల్‌ను అడిగాను. ఆయన సుముఖత వ్యక్తం చేశారు. ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారు. 1.30 గంటలు అవుతున్నా ఒక్కరు కూడా ఇక్కడ నుంచి కదలలేదు. దీన్నిబట్టి రాయలసీమకు అన్నీ మంచి రోజులేనని తెలిపోతోంది'' అని చంద్రబాబు అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. ''స్టీల్ ప్లాంట్‌కు జగన్ ఆనాడు మోసపూరిత శంకుస్థాపనలు చేశారు. 2019 డిసెంబరులో, 2023లో రెండుసార్లు భూమి పూజ చేశారు. కానీ, ఒక తట్ట మట్టి పోయలేదు. ఒకచిన్న బిల్డింగ్ కూడా కట్టలేదు. అన్ని అడ్డంకులూ తొలగించుకొని వచ్చాం. ప్లాంట్ నిర్మాణానికి 1100 ఎకరాల భూమి ఇచ్చాం. రెండు దశల్లో రూ.4,500కోట్లు, రూ.11,850కోట్లు...సోలార్ ఎనర్జీకి రూ.20,350కోట్లు...మొత్తం కలిసి రూ.36,700కోట్లు ఖర్చు చేయబోతున్నాం. రాయలసీమను అభివృద్ధి చేసి చూపించే బాధ్యత ఈ ప్రాంత బిడ్డగా నాది. విధ్వంసమైన రాష్ట్రానికి మళ్లీ పూర్వవైభవం తేవాలని మోదీ నాయకత్వంలో నేను, పవన్‌కల్యాణ్ 2024లో మీ వద్దకు వచ్చాం. మమ్మల్ని మీరు గొప్పగా ఆశీర్వదించారు. ఎన్నో అవాంతరాలు, ఎన్నో అవమానాలు దాటుకొని ఈరోజు రాయలసీమ స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభించుకున్నాం. నాకు స్వార్థం లేదు. రాయలసీమ రాళ్ల సీమ కాదు...రతనాల సీమ అని నిరూపించాలనేదే నా లక్ష్యం. స్టీల్‌ప్లాంట్ పూర్తి చేయించి.. ఉద్యోగాలిప్పించే బాధ్యత నాది. రాష్ట్రానికి 11.50 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తే, అందులో రూ.4,58,288కోట్ల పెట్టుబడులు రాయలసీమకే వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా 9లక్షల మందికి ఉద్యోగాలు రానుండగా, అందులో సీమవాసులకు 3.50లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వేరే ఊరికి వలస పోయే పరిస్థితి ఉండదు.'' ''విశాఖ మాత్రమే కాదు, నా రాయలసీమ కూడా ఉక్కు సీమగా తయారవుతుంది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సంక్షోభంలో పడగా, ప్రధానితో మాట్లాడి రూ.11,480కోట్ల ఆర్థికసాయం తెచ్చాం. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో రూ.1.35లక్షలకోట్ల పెట్టుబడితో మిత్తల్ స్టీల్‌ప్లాంట్ పెట్టారు. కడపలో జిందాల్ ప్లాంట్ 2మిలియన్ టన్నుల సామర్థ్యంతో సిద్ధమవుతుంది. సర్క్యులర్ ఎకనామీలో భాగంగా ఉక్కు వేస్ట్‌ను కూడా తీసుకుని మెర్జ్ చేస్తారు. గ్రీన్ ఎనర్జీతో గ్రీన్‌స్టీల్ తయారుచేసే మొదటి ప్లాంటు ఇదే. దీనికి భూమి ఇచ్చాం. గండికోట జలాశయం నుంచి 15 కిమీ పైప్‌లైన్ వేసి, రెండు టీఎంసీల నీరు ఇచ్చాం. రాయలసీమలో ఐరన్ ఓర్ ఉంది.. దానిని వాడుకుని జిందాల్ స్టీల్ తయారుచేస్తారు. ఆగస్టు 15లోపు రూ. లక్షకోట్లతో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌కు మదనపల్లెలో శంకుస్థాపన చేస్తాం. రూ.40 వేలకోట్లు ప్రభుత్వం పెడితే, రూ.60 వేలకోట్ల విలువైన ప్రైవేట్ పెట్టుబడులు వస్తాయి. దేశంలో హార్టీ కల్చర్‌లో మొదటిస్థానంలో ఉన్నాం. ప్రపంచంలోనే నంబర్ 1గా ఏపీ అయ్యేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నాం. సీమను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తయారుచేస్తాం. పల్లెలే రేపటి సంపదకు పుట్టిళ్లు. సీమలో ఫ్యాక్షన్ పోయింది. స్టీల్‌ప్లాంట్‌ను ఆధారం చేసుకుని చిన్నచిన్న పరిశ్రమలు పెట్టుకోవచ్చు. కడప ప్రాంతంలో రైతులు ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలి. వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద వారికి రుణాలు ఇస్తాం. కడప జిల్లాకు 20.5 గిగావాట్ల సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ వస్తోంది. ఈ జిల్లా గ్రీన్ హబ్‌గా తయారవుతోంది.'' అని అన్నారు. తొలుత ఏర్పాటుచేసిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను, మినియేచర్ పనులను.. ప్రకృతి విపత్తులు, డిఫెన్స్ అవసరాల కోసం ఉపయోగించే ప్రత్యేక వాహనాన్ని జిందాల్‌తో కలిసి పరిశీలించారు.

### 2028 జూలై 3.. డేట్ రాసి పెట్టుకోండి

''రెండేళ్లలో జేఎస్‌డబ్ల్యూను రాష్ట్రానికి రప్పించాం. అన్ని అనుమతులూ తెప్పించి, పనులు కూడా ప్రారంభిస్తున్నాం. 24 నెలల్లో ప్లాంట్ పనులు పూర్తిచేయించే బాధ్యత నాది. డేట్ రాసి పెట్టుకోండి. 2028 జూలై 3న మళ్లీ వచ్చి ప్లాంట్‌ను నేనే ప్రారంభిస్తాను. దీనికి సంబంధించిన బాధ్యతను నేను, జిందాల్ తీసుకుంటున్నాం'' అని చంద్రబాబు ప్రకటించారు.

# మీరు చేసిన అప్పులు రూ.8లక్షల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

అబద్ధాలైతే రాజీనామాకు సిద్ధం అంటూ పునరుద్ఘాటించారు. హరీశ్‌రావు సొల్లు పురాణం చెబుతున్నారు. నా ప్రశ్నలకు సమాధానం దాటవేస్తున్నారు. నేను అడిగింది ఏంటి? హరీశ్ చెప్పిందేంటి అని నిలదీసారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ కోసం 3 కుర్చీలు వేశాం. హరీశ్‌రావు రాసిన లేఖలో ఏవి లేదు. ఇప్పటికైనా విలువలతో బతకండి' అని అన్నారు. కాగా, చర్చకు రావాలని పిలిచి పోలీసులతో అడ్డుకుంటున్నారని బీఆరఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# కాదు.. మేం చేసింది రూ.4లక్షల కోట్లే..

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి జూపల్లి కృష్ణారావుకు హరీష్‌రావు లేఖ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వం సుమారు రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించిన అసెంబ్లీ వీడియోలు, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు, ఆర్బీఐ అధికారిక గణాంకాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరిన హరీశ్‌రావు, ఇకనైనా అప్పుల అంశంలో తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

### పూటకో మాట.. రోజుకో అడ్రస్‌లా జూపల్లి తీరు

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అప్పుల విషయంలో అబద్ధాలు చెప్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన ఎసఐఆర్ పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేసిన అప్పు రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు నాకు లేఖ రాశాడు. కానీ రేవంత్ రెడ్డి నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.3,45,294 కోట్లు అని చెప్పాడు. నాలుగు నెల కిందనే నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అంత చెప్పాడు అంటే ఈ నాలుగు నెలలది కూడా కలిపితే రూ. 4 లక్షల కోట్లు దాటుతుందన్నారు. జూపల్లి ఒక మాట చెబుతున్నాడు, రేవంత్ రెడ్డి ఇంకో మాట చెబుతున్నాడు. ఇప్పుడు రాజీనామా ఎవరు చేయాలి? అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించాడు. పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా మంత్రి జూపల్లి కృష్ణారావు తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి జూపల్లి సవాళ్లు నిన్నే చూశాం.. ఏమైందో అందరికీ తెలుసు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పింది ఆయనే. వెంటనే మాట మార్చి గన్‌పార్క్‌కు వెళ్లారు. గన్‌పార్క్‌కు వెళ్లకుండా పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. చర్చకు కేసీఆర్ రావాలని ఇప్పుడు అంటున్నారు. జూపల్లి వాట్సప్‌లో లేఖ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్లు చేసిన అప్పులు లేఖలో రాశారు. తాము వచ్చాక రూ.1.77లక్షల కోట్లు అప్పు చేశామని జూపల్లే చెప్పారు. ఆర్‌బీఐ వద్ద తెచ్చిన ఎఫ్ఆర్‌బీఎం అప్పులు మొత్తం చెబుతా. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.1.86లక్షల కోట్లు. ఆర్‌బీఐ తెచ్చిన అప్పులోనే తేడాలు చెప్పారు. ఏం చేయాలో అర్థంకాక డ్యామేజ్ కంట్రోల్ చేసుకుంటున్నారు' అని హరీశ్‌రావు విమర్శించారు.

## రాష్ట్ర రోడ్లకు మహర్దశ

హైదరాబాద్, జులై 3 (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 'న భూతో న భవిష్యతి' రీతిలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణానికి సంకల్పించామని,అందులో భాగంగా జూన్ 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి చేతుల విదుగా రాష్ట్ర హ్యామ్ రోడ్ల పనుల పైలాన్ ఆవిష్కరణ చేసుకుని,పనులు ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ఏ మలన చూసిన నాణ్యమైన ఆర్అండ్‌బి డబుల్ రోడ్లు వినియోగంలోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. 'మంచి రోడ్డు 'ప్రగతికి సూచిక' అని తాను బలంగా విశ్వసిస్తానని, దీంతో పల్లె పట్టణాలకు కనెక్టివిటీ పెరిగి,గ్రావిణ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తె స్థానికంగానే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సవిక్ష సమావేశం నిర్వహించారు. ఆర్అండ్‌బిలోని విభాగాల వారీగా పనుల పురోగతిపై కూలంకషంగా చర్చించిన మంత్రి, చేపట్టిన కీలక పనులు ఏ దశల్లో ఉన్నాయో అధికారులను ఆరా తీశారు. మొదటి ఫేజ్ లో సుమారు 13వేల కోట్లతో 6092 కి.వి రోడ్ల పనులు 34 ప్యాకేజీల్లో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనుండగా..ఈ జూలై నెలలోనే 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్యాకేజ్'2లో సుమారు 155 కోట్ల అంచనా వ్యయంతో 42కి.వి పొడవుగల నల్లగొండ'మహబూబ్ నగర్ డబుల్ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో లేవని, అయినా.. వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మడు షిఫ్టుల్లో రోడ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణం కోసం నిష్ణాతులై, నిరంతరం ఫీల్డ్‌లో ఉండే ఇంజనీర్లను ఎంపిక చేసి,ప్యాకేజీల వారిగా పనుల బాధ్యతలు అప్పజెప్పాలని, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయించడం చీఫ్ ఇంజనీర్ల బాధ్యతేనని మంత్రి స్పష్టం చేశారు. ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో చేపట్టే హ్యామ్, రోడ్ల పనులకు ఆ జిల్లా మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధిత ఏర్పాట్లు చూడాలని సి.ఈ లు బి.వి రావు,వసంత్ నాయక్ లను మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు. Sజేంద్ర నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హై కోర్టు భవనం,జడ్జిల నివాస సముదాయ భవనాల నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని,నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 16 శాతం పనులు పూర్తయ్యాయని సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు వివరించగా....మడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు జరగాలని,అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి, నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని మంత్రి వారిని ఆదేశించారు. అక్కడ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న ఇంజనీర్ల సంఖ్యను పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అట్లాగే ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పనుల్లో ఇంకా వేగం పెరగాలని,ఇది కూడా డిసెంబర్ 2027 వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. సనత్ నగర్ టిమ్స్ ప్రారంభానికి సిద్ధం అయిందని,అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్, నిమ్స్ విస్తరణ, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేసి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ఉండి,మనసుపెట్టి పనిచేసే కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలనీ మంత్రి సూచించారు. ఈ వారం నుండే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో ఆకస్మిక సైట్ విజిట్స్ చేస్తానని..పనుల పురోగతిలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తన దృష్టికి వస్తే, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని,కఠిన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. బాసర, భద్రాచలం ఆలయ నిర్మాణ పనుల పురోగతి,గోదావరి పుష్కరాల కోసం ఆర్ అండ్ బి ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు.. సంబంధిత ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని సూచించారు. ఈ సవిక్ష సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఈఎన్సి జయ భారతి,అన్ని విభాగాల సి.ఈ లు.. బి.వి రావు, రాజేశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి, వసంత్ నాయక్, వనజ, రాజేందర్, నర్సింగ్ రావు పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.

## వెంటవెంటనే రైతుభరోసా నిధుల విడుదల

- నాలుగు రోజుల్లో రూ.6,590.37 కోట్ల జమ

హైదరాబాద్, జూలై3 (వార్త వేదిక సూర్య):

రైతు భరోసా పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. కేవలం నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.6,590.37 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసి రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నేడు నాలుగో విడతలో 4 నుంచి 5 ఎకరాల భూమి ఉన్న రైతులకు రూ.1,188 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు లబ్ధి పొందినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటివరకు మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయం జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన అర్హులైన రైతులకు కూడా దశలవారీగా నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు.






## త్వరలో అందుబాటులోకి గోద్రెజ్ ఆయిల్‌పామ్ మిల్లు

హైదరాబాద్, జులై 3 ( వార్తా వేదిక సూర్య )



రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు మరింత ఊతమిచ్చే మరో ఆధునిక కర్మాగారం త్వరలో అందుబాటులోకి రానుంది. ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో గోద్రెజ్ సంస్థ రూ.250 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ కర్మాగారం పనులు తుదిదశకు చేరుకున్నాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కర్మాగారాన్ని ప్రారంభించే అవకాశమున్నందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. సచివాలయంలో గోద్రెజ్ ప్రతినిధులతో మంత్రి నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

మంత్రి కర్మాగారంతో పాటు సీడ్ గార్డెన్, నర్సరీ, పరిశోధన కేంద్రం ఏర్పాటుపైనా సమీక్షించారు. అధిక నూనె దిగుబడి ఇచ్చే, పొట్టి రకాల ఉత్తమ ఆయిల్‌పామ్ మొక్కల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గంటకు 15 టన్నుల గెలలను క్రష్ చేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పాటు అవుతోందని, దీని ద్వారా 150 మందికి ప్రత్యక్షంగా, 700 మందికి పరోక్షంగా ఉపాధి లభించడంతో పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతులకు పెద్ద ఎత్తున ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

ఆయిల్‌పామ్ గెలల ధర నిర్ణయించే ఓ ఈ ఆర్ విషయంలో రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆయిల్‌ఫెడ్ మిల్లుల్లో నమోదయ్యే అధిక ఓ ఈ ఆర్ నే ధర నిర్ణయానికి ప్రామాణికంగా తీసుకుంటున్నామని, అన్ని మిల్లుల సగటు ఓ ఈ ఆర్ ను ప్రమాణంగా తీసుకోవాలని ప్రైవేట్ కంపెనీలు కోర్టును ఆశ్రయించడం వల్ల రైతులకు తక్కువ ధర వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం భూములు కేటాయించడం, సబ్సిడీలు ఇవ్వడం ద్వారా కంపెనీల అభివృద్ధికి సహకరిస్తుంటే రైతుల ఆదాయానికి గండికొట్టే విధానాలను మానుకోవాలని హెచ్చరించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడదని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 81,263 మంది రైతులు 2.97 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రతి జిల్లాలో కనీసం ఒక ఆయిల్‌పామ్ కర్మాగారం ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, వచ్చే ఐదేళ్లలో సాగు విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచే కార్యాచరణ కొనసాగుతోందన్నారు. రైతులకు ఎకరానికి రూ.46,250 సబ్సిడీ అందిస్తున్నామని, ప్రస్తుతం టన్ను గెలల ధర రూ.23,852గా ఉండడం పామాయిల్ చరిత్రలోనే అత్యధికమని చెప్పారు. ప్రతి 20 రోజులకు ఒకసారి ఆదాయం వచ్చే ఆయిల్‌పామ్ సాగు ప్రస్తుతం రైతులకు అత్యంత లాభదాయకమైన పంటగా మారిందని, వర్షాభావ పరిస్థితుల్లోనూ స్థిరమైన ఆదాయం అందించే ప్రత్యామ్నాయంగా రైతులు ఈ పంటపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

## వనపర్తి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యలు

వార్తా వేదిక సూర్య దినపత్రిక --- కొల్లాపూర్



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మరియు జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా ఈరోజు సందర్శించి హాస్పిటల్ లో ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాన్ని కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది. 16 గ్రామాలకు ఈ ఒక్క పీహెచ్సీ యే.ఈ 16 గ్రామాలలో 29277 మంది జనాభా ఉంది. ఈపీహెచ్సీలో కేవలం 7 గంటల వైద్య సౌకర్యం ఉంటుంది అనగా ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకే. 102 అంబులెన్స్ పెబ్బేరు శ్రీరంగాపూర్ మండలాలకు ఒకే అంబులెన్స్. ఈ ఆస్పత్రికి 16 గ్రామాలు శ్రీరంగాపురం, యాపర్ల,,చిన్న గుమ్మడము, గుమ్మడం తాండ, గుమ్మడం,తిపాయిపల్లి, పాతపల్లి, బూడిదిపాడు, అయ్యవారిపల్లి, వెంకటాపురం, జానంపేట, సేరిపల్లి, ఈర్లదిన్నె, నాగసానిపల్లి,,తాటిపాముల, కంబాలపురం, నాగరాల ఒకటి రెండు సెంటర్లు, ఉంటే ఏ ఒక్క గ్రామం నుండి బస్సు సౌకర్యం లేదు. అటెండర్, వాచ్మెన్, సీపర్ పోస్టులు 9 సంవత్సరాల నుండి ఖాళీలే. 30 వేల జనాభా కు 7 బెడ్లు మాత్రమే ఉన్నాయి. గ్రామానికి ఒక్క బెడ్డు చొప్పున కూడా లేవు.

# 16వ ఆర్థిక సంఘం సిఫార్సులపై ఢిల్లీలో కీలక సమావేశం

### తెలంగాణ తరపున పాల్గొన్న మంత్రి సీతక్క

న్యూఢిల్లీ ప్రతినిధి జులై 3 ( వార్తా వేదిక సూర్య )



16వ ఆర్థిక సంఘం సిఫార్సులపై రాష్ట్రాల అభిప్రాయాలను తెలుసుకునేందుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధ్యక్షతన శుక్రవారం ఢిల్లీలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రుల కీలక సమావేశం జరిగింది. స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతం, నిధుల కేటాయింపు విధానం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆమె సిద్ధమయ్యారు. తెలంగాణకు సంబంధించిన ప్రత్యేక అవసరాలు, స్థానిక సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లను సమావేశంలో ప్రస్తావించనున్నట్లు సమాచారం. ఈ సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ కూడా హాజరయ్యారు. 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తే స్థానిక సంస్థల పనితీరుపై పడే ప్రభావం, నిధుల పంపిణీ విధానంలో అవసరమైన మార్పులు, రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు, ఎదురయ్యే ఇబ్బందులపై అధికారులతో కలిసి సమగ్రంగా చర్చించారు. స్థానిక సంస్థల ఆర్థిక స్వావలంబనను మరింత బలోపేతం చేసేలా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రాల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో కోరనున్నట్లు తెలిసింది. అలాగే 16వ ఆర్థిక సంఘం సిఫార్సులపై రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలు, సూచనలను మంత్రి సీతక్క సమావేశంలో అధికారికంగా వెల్లడించనున్నారు.

# ఎమర్జెన్సీ చరిత్రను భావితరాలకు తెలియజేయాలి



### : రాంచందర్ రావు

### 'నల్లగొండ జిల్లా ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధులు' పుస్తకావిష్కరణ సభలో పిలుపు

నల్లగొండ, జులై 3 ( వార్తా వేదిక సూర్య )

భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ అత్యంత చీకటి అధ్యాయమని, ఆ కాలంలో జరిగిన పరిణామాలను భావితరాలకు తప్పనిసరిగా తెలియజేయాల్సిన అవసరం ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. నల్లగొండలో నిర్వహించిన 'నల్లగొండ జిల్లా ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధులు' పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, చింతా ముత్యాలరావు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఎమర్జెన్సీ విధించడం వెనుక ప్రజాస్వామ్య పరిరక్షణ కంటే అధికార పరిరక్షణే ప్రధాన ఉద్దేశమని రాంచందర్ రావు ఆరోపించారు. అలహాబాద్ హైకోర్టు తీర్పు అనంతరం అధికారాన్ని కాపాడుకునేందుకు అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీని విధించారని అన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించిందని, పత్రికా స్వేచ్ఛను అణచివేసి రాజకీయ ప్రత్యర్థులు, విద్యార్థులు, న్యాయవాదులు, ఆర్ఎస్ఎస్, జనసంఘ్ కార్యకర్తలపై నిర్బంధ చర్యలకు పాల్పడిందని విమర్శించారు.

ఎమర్జెన్సీ కాలంలో జరిగిన తుర్క్‌మాన్ గేట్ ఘటన, బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, మీడియాపై ఆంక్షలు, కళాకారులపై నిషేధాలు వంటి సంఘటనలు దేశ చరిత్రలో మచ్చలుగా మిగిలిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఆ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను సమర్థిస్తూ, ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగించిన సంఘటనలను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడటం బీజేపీ నిబద్ధత అని, నరేంద్ర మోదీ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారసత్వాన్ని జాతీయ స్థాయిలో గౌరవించిందని తెలిపారు.

ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట యోధుల త్యాగాల వల్లే దేశంలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడిందని రాంచందర్ రావు అన్నారు. ఆ యోధుల త్యాగాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జైలు శిక్షలు అనుభవించి, వేధింపులు ఎదుర్కొన్న నాయకులు, కార్యకర్తల సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ కాలంలో జరిగిన ఘటనలపై దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని అన్నారు.

# అద్దంలాంటి రోడ్లే లక్ష్యం..

### ఆర్ అండ్ బి పనులపై మంత్రి కోమటిరెడ్డి సుదీర్ఘ సమీక్ష

### జూలైలో 10 ప్యాకేజీల ప్రారంభం -- నిర్లక్ష్యంపై కఠిన చర్యలు హెచ్చరిక

హైదరాబాద్, జూలై 3 ( వార్తా వేదిక సూర్య )



రాష్ట్రంలో నాణ్యమైన రహదారుల నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం నిర్వహించిన సుదీర్ఘ సమీక్ష సమావేశంలో శాఖ చేపడుతున్న రహదారులు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు, ఆలయాల నిర్మాణాల పురోగతిని మంత్రి సమగ్రంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా "అద్దంలాంటి రోడ్లు" నిర్మించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో తొలి దశలో రూ.13 వేల కోట్ల వ్యయంతో 6,092 కిలోమీటర్ల మేర 34 ప్యాకేజీలలో రహదారి పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ జూలై నెలలోనే మరో 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ఇప్పటికే ప్రారంభమైన నల్లగొండ--మహబూబ్‌నగర్ డబుల్ రోడ్డు పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలం ముగిసిన వెంటనే మూడు షిఫ్టుల్లో, అవసరమైతే రాత్రి వేళల్లో కూడా పనులు నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల పర్యవేక్షణకు నిష్ణాతులైన ఇంజనీర్లను నియమించాలని సూచించారు.

ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులైన రాజేంద్రనగర్ నూతన హైకోర్టు భవనం, జడ్జిల నివాస సముదాయం, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి నిర్మాణాలను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనుల్లో మరింత వేగం పెంచి కార్మికుల సంఖ్యను పెంచాలని, నిర్మాణ సంస్థలతో సమన్వయం మెరుగుపరచాలని సూచించారు. అలాగే సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రి సిద్ధంగా ఉందని, అల్వాల్, ఎల్‌బీనగర్ టిమ్స్, నిమ్స్ విస్తరణ, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో సాంకేతిక పరిజ్ఞానం, నిబద్ధత కలిగిన ఇంజనీర్లను నియమించాలని మంత్రి సూచించారు. ఈ వారం నుంచే నిర్మాణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతానని, పనుల్లో నిర్లక్ష్యం లేదా జాప్యం కనిపిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాసర, భద్రాచలం ఆలయాల నిర్మాణ పురోగతి, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై కూడా సమీక్ష నిర్వహించి, అన్ని శాఖల సమన్వయంతో నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జూలై 6న కరీంనగర్ జిల్లాలో హ్యామ్, సీఆర్ఎఫ్ రహదారి పనులకు శంకుస్థాపన నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.



## పోషకాహార పథకాలకు కేంద్ర సహకారం కోరిన సీతక్క

### కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణాదేవితో భేటీ.. పలు వినతిపత్రాల సమర్పణ

హైదరాబాద్ జులై 3 ( వార్త వేదిక సూర్య )

తెలంగాణలో మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు కేంద్ర ప్రభుత్వం మరింత ఆర్థిక సహకారం అందించాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కోరారు. శుక్రవారం కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు.

తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అల్పాహారం, పాలు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని సీతక్క కేంద్ర మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమం చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంటూ, దీనికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల వేతనాల్లో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం భరిస్తున్న 20 శాతం వాటాను పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. పెరుగుతున్న జీవన వ్యయాల నేపథ్యంలో కేంద్ర వాటాను గణనీయంగా పెంచి ఉద్యోగులకు మరింత ఊరట కల్పించాలని కోరారు. టీనేజ్ బాలికల్లో రక్తహీనత సమస్యను తగ్గించేందుకు ప్రత్యేక పోషకాహార కార్యక్రమాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకోసం ప్రత్యేక పోషకాహార పంపిణీ కార్యక్రమానికి రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ మరో వినతిపత్రాన్ని సమర్పించారు. మహిళలు, చిన్నారుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్ జులై 3 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14 వ వార్డు గణేష్ నగర్ లో అండర్డైన్ డ్రైనేజీ పనులకు శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్,12 వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి ,17 వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమా మహేశ్వరి సాయిలు,16 వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాస్, కో ఆప్షన్ సందగల్ల విజయ సతీష్ ,పస్తం గంగరాములు,కాలనీ వాసులు వర్కాల రవి, కామిషెట్టి చంద్ర శేఖర్ ఉడుగు వెంకటేష్, చెరుకు రాజు ,శివకుమార్ చారి,బాబా, గుత్తా ధనలక్ష్మి, తండా లక్ష్మమ్మ,పందుల విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదాం తనిఖీ చేసిన కలెక్టర్

వార్తా వేదిక సూర్య దినపత్రిక ---కొల్లాపూర్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఈవీఎంలు భద్రపరిచిన గోదాం కట్టుదిట్టమైన భద్రతతో ఉందని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వెనుక ఉన్న ఈవీఎం గోదాంను నెలవారీ తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్తో కలిసి ఆయన పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల వ్యవస్థను తనిఖీ చేశారు.



## మధ్యాహ్న భోజన పథకం

వార్తా వేదిక సూర్య దినపత్రిక ---కొల్లాపూర్



ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయడంపై తపస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి శశివర్ధన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను పలచన చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విమర్శించారు. ప్రతి పైసా పేద విద్యార్థులకే ఖర్చు కావాలని వారు కోరారు.

## నాగల్ కడుమూర్లో ఇందిరమ్మ ఇళ్ల

వార్తా వేదిక సూర్య దినపత్రిక ---కొల్లాపూర్

అమరచింత మండలం నాగల్ కడుమూర్ గ్రామంలో శివశంకర్, కళ్యాణ్ రామ్, కుమారిల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత శ్రీహరి పాల్గొని పట్టు వస్త్రాలు అందజేశారు. గ్రామ సర్పంచ్ శివ, మండల నాయకులు మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, గ్రామ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉచిత న్యాయ సహాయం కోసం మొబైల్

వార్తా వేదిక సూర్య దినపత్రిక --- కొల్లాపూర్

ఉచిత న్యాయ సహాయం, సలహాలు, గ్రామాల్లో లీగల్ అవేర్నెస్ క్యాంపులు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాకు ఒక మొబైల్ వ్యాన్ వచ్చిందని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి భాకరాజు శ్రీనివాసరావు తెలిపారు. ఇది నెల రోజులపాటు జిల్లాలోని గ్రామాలలో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇతర న్యాయమూర్తులు కళార్చన, కవిత, కార్తీక్ రెడ్డి, శ్రీలత, అశ్వినితో కలిసి ప్రారంభించారు.

# సింగరేణి, సోలార్, గురుకుల టెండర్లలో భారీ కుంభకోణాలు జరిగాయి

### కొప్పుల ఈశ్వర్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, జులై 3 ( వార్తా వేదిక సూర్య )




సింగరేణి, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, గురుకుల టెండర్లలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, ఈ వ్యవహారాల్లో ప్రభుత్వ పెద్దల ప్రమేయంపై సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రెండు నెలల తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి అంశంపై స్పందించినా అసలు ఆరోపణలకు సమాధానం చెప్పకుండా పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని విమర్శించారు. సింగరేణిలో జరుగుతున్న అక్రమాలపై హరీష్‌రావు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌తో పూర్తి వివరాలు వెల్లడించారని, అయినప్పటికీ ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని ఆరోపించారు.

130 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థను ప్రస్తుత ప్రభుత్వం దెబ్బతీస్తోందని కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ల పేరిట వేల కోట్ల రూపాయల నష్టం కలిగించారని, ఓసీపీ--3 మైన్ టెండర్, శ్రీరాంపూర్ టెండర్ సహా పలు టెండర్లలో భారీ అక్రమాలు జరిగాయని అన్నారు. నైని బొగ్గు బ్లాక్ టెండర్‌ను రద్దు చేసిన ప్రభుత్వం మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. 42 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు బొగ్గు నిల్వలు కనిపించలేదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో రూ.1,600 కోట్ల కుంభకోణం జరిగిందని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు పలువురు ప్రభుత్వ పెద్దల పాత్రపై అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు.

సోలార్ ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వం పారదర్శకత పాటించలేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఒక్కో మెగావాట్‌కు రూ.4 కోట్ల మేర నష్టం వాటిల్లేలా ఒప్పందాలు జరిగాయని, రాజస్థాన్‌లో 1,400 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుపై తీసుకున్న నిర్ణయాల వెనుక కారణాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించేందుకు 600 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించామని, విద్యుత్ రంగాన్ని బలోపేతం చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు.

గురుకుల పాఠశాలల టెండర్లలోనూ భారీ అవినీతి జరిగిందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ఓపెన్ టెండర్ పేరుతో చేనేత, లెదర్ రంగాలకు చెందిన స్థానిక వర్గాలకు అన్యాయం జరిగిందని, రూ.1,800 కోట్ల టెండర్‌ను ఒకే సంస్థకు కట్టబెట్టడంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీవో--17ను రద్దు చేసే వరకు, గురుకుల టెండర్లలో జరిగినట్లు ఆరోపిస్తున్న రూ.2,000 కోట్ల కుంభకోణంపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో తనపై ఎలాంటి అవినీతి నిరూపించలేకపోయారని, దమ్ముంటే బహిరంగ విచారణకు రావాలని మంత్రులకు సవాల్ విసిరారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి జూపల్లి కృష్ణారావులపై కూడా బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. హరీష్‌రావు, కేటీఆర్‌లను గన్‌పార్క్‌కు రాకుండా అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే వారిని అణచివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న అవినీతి వ్యవహారాలపై నిష్పాక్షిక విచారణ జరిగితే ప్రభుత్వ పెద్దల అసలు పాత్ర బయటపడుతుందని, బాధ్యులంతా చట్టం ముందు నిలబడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ నేత అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
04, జులై 2026
సంపుటి : 2 సంచిక : 45
Follow:

# ఆన్‌లైన్ ఓటరు నమోదుపై అవగాహన లోపం

**: 'ది సిటిజన్స్ కౌన్సిల్' ఉపాధ్యక్షుడు అందే లక్ష్మణ్ రావు**

**- ఓటరు జాబితా సవరణ--2026: క్షేత్రస్థాయిలో సవాలక్ష సమస్యలు**

**- చిరునామా దొరకక బీఎల్‌ఓల పరేషాన్.. గడువులోగా ఓటరు సవరణ కష్టమే!**

రాజేంద్రనగర్, జులై 03 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం చేపట్టిన సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 ప్రక్రియలో క్షేత్రస్థాయిలో పలు సమస్యలు ఎదురవు తున్నాయని 'ది సిటిజన్స్ కౌన్సిల్' ఉపాధ్యక్షుడు అందే లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. ఓటర్లు మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా ఇంటి నుంచే ఎన్యూమరేషన్ ఫారమ్‌ను పూర్తి చేసే వెసులుబాటు కల్పించినప్పటికీ, అవగాహన లోపం కారణంగా చాలా మంది ఆన్‌లైన్‌లో ఫారమ్ నింపలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఓటరు జాబితా సవరణలో భాగంగా ఇప్పటికే ఓటరుగా నమోదైన వారికి మాత్రమే ఆఫ్‌లైన్ ఫారమ్‌లు అందుబాటులో ఉంచారని, దీనివల్ల కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలనుకునే అర్హులైన పౌరులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారని



ఆయన తెలిపారు. మరోవైపు బూత్ లెవల్ అధికారుల వద్ద ఓటర్ల ఫోటోలు, ఫోన్ నంబర్లు ఉన్నప్పటికీ, సరైన చిరునామాలను గుర్తించడంలో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లక్ష్మణ్ రావు చెప్పారు. ఈ గందరగోళం కారణంగా నిర్ణీత గడువులోగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయడం కష్టంగా మారుతోందని అభిప్రాయపడ్డారు. అధికారులు బూత్ వారీగా కాకుండా... బస్తీ, కాలనీల వారీగా పాత, కొత్త అనే తేడా లేకుండా స్థానికంగా నివసిస్తున్న వారందరి వివరాలు నమోదు చేసేలా బూత్ లెవల్ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని అందే లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. ఈ నూతన విధానాన్ని అమలు చేయడం ద్వారా మాత్రమే అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం మరింత సమర్థవంతంగా నెరవేరుతుందని ఆయన అధికారులను కోరారు.




## బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర అప్పులపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు మంత్రి జూపల్లి లేఖ

వార్తా వేదిక సూర్య దినపత్రిక --- కొల్లాపూర్



వాట్సాప్ లో కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు అప్పుల లెక్కలు పంపిన మంత్రి జూపల్లి నేను చెప్పిన లెక్కలు తప్పని రుజువు చేయండి ఇప్పటికీ రాజీనామాకు కట్టుబడి ఉన్నాను రాతపూర్వకంగా నా లేఖకు సమాధానం ఇవ్వండి ఇవాళ సాయంత్రం 5 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో చర్చకు సిద్ధం మీరు చెప్పిన లెక్కలు తప్పని రుజువైతే.. బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అప్పులపై మీ లెక్కలు తప్పని తేలితే ఏం చేస్తారో సమాధానం చెప్పాలి నేను ఎప్పటికీ తోక ముడవలేదు వెనక్కి వెళ్లే నైజం కాదు ఇష్టారీతిన మాట్లాడితే ఊరుకునేది లేదు.

## వనపర్తి: జానంపేటలో అత్యధిక వర్షపాతం

వార్తా వేదిక సూర్య దినపత్రిక --- కొల్లాపూర్

వనపర్తి జిల్లాలో 21 వర్షపాతం నమోదు కేంద్రాలలో గడిచిన 24 గంటలు నమోదైన వర్షపాత వివరాలు ఇలా... అత్యధికంగా జానంపేటలో 10.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. వెలుగొండ 6.3 మిల్లీమీటర్లు, దగడ 4.5 మిల్లీమీటర్లు, సోలిపూర్ 2.0 మిల్లీమీటర్లు వీపనగండ్ల 1.8 మిల్లీమీటర్లు, ఏదుల 1.5 మిల్లీమీటర్లు మిగతా వర్షపాత నమోదు కేంద్రాలలో 0.0 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డు అయింది.

## పోల్కంపల్లి గ్రామం నుండి మహబూబ్ నగర్ వరకు బస్సు సర్వీసు ప్రారంభించిన ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

మహబూబ్ నగర్ జులై 3 ( వార్తా వేదిక సూర్య ) :



మూసాపేట్ మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామం లో పోల్కంపల్లి నుంచి మహబూబ్‌నగర్ బస్సు సర్వీస్ ప్రారంభించడానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే వారికి గ్రామస్తులు డప్పు వాయిద్యాల తో ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి బస్సు ప్రారంభించిన,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి గ్రామస్తులతో కలిసి బస్సులో ప్రయాణించారు.తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత క్రిందట పోల్కంపల్లి గ్రామానికి బస్సు సర్వీస్ నడిచేదని, కాలక్రమేనా బస్సు సర్వీసు రద్దవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గత ఎమ్మెల్యే చుట్టూ గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు కాళ్ళు అరిగేలా తిరిగిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు, కానీ తాము ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ గ్రామానికి బస్సు సర్వీసును ఏర్పాటు చేసి, గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేర్చమని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

మహబూబ్ నగర్ జులై 3 (వార్తా వేదిక సూర్య ) :

కొత్తకోట మండల పరిధిలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం కొత్తకోట పట్టణంలో కనిమెట్ట కోటేశ్వర్ రెడ్డి శ్రీ బాలాజీ ఫర్టిలైజర్, సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ ప్రారంభోత్సవం మరియు పలు వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం భూత్పూర్ మండలం షేర్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలలో లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదరాబాద్‌లో డా. కె. లక్ష్మణ్‌కు ఘన స్వాగతం..

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్, జులై 03 ( వార్త వేదిక సూర్య ) :



రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా విమానాశ్రయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డా. కె. లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. కె. లక్ష్మణ్ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో దేశానికి, పార్టీకి మరిన్ని విశిష్ట సేవలు అందించాలని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ భద్రావతి చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా వరకాల ప్రమీల ఏకగ్రీవం

**- కార్యదర్శిగా పాశికంటి రమేష్, కోశాధికారిగా పగిడిమర్రి సూర్యనారాయణ**

**- కొండా లక్ష్మణ్ బాపూజీ, సిలివేరి ప్రహ్లాద్ మార్గదర్శకాలతో చేనేతలకు అండగా నిలుస్తాం**

రాజేంద్రనగర్, జులై 03 ( వార్త వేదిక సూర్య ) :



చేనేత సహకార సంఘాల అభ్యున్నతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన ప్రముఖ తెలంగాణ ఉద్యమ నాయకుడు, దివంగత శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, దివంగత సిలివేరి ప్రహ్లాద్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని శ్రీ భద్రావతి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం స్పష్టం చేసింది. దశాబ్దాల క్రితమే చేనేతలకు ఉపాధి, వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధిని కాంక్షిస్తూ సొసైటీ వ్యవస్థాపక సభ్యులుగా వారు చూపిన మార్గదర్శకత్వంలో శ్రీ భద్రావతి హ్యాండ్లూమ్ కో–ఆపరేటివ్ సొసైటీకి పూర్వవైభవం తీసుకువస్తామని నూతన పాలకమండలి వెల్లడించింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్, ఎన్నికల అధికారి విజయసింహ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన పాలక మండలి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సుల్తాన్ షాహి, గౌలిపుర, లాల్ దర్వాజా, ఉప్పుగూడ, కాటేదాన్ మార్కండేయ నగర్, రక్షాపురం, దూద్ బౌలి తదితర ప్రాంతాలకు చెందిన చేనేత కార్మికులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈ ఎన్నికలలో శ్రీ భద్రావతి హ్యాండ్లూమ్ కో–ఆపరేటివ్

సొసైటీ నూతన చైర్‌పర్సన్‌గా వరకాల ప్రమీల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా నాడెపు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పాశికంటి రమేష్, కోశాధికారిగా పగిడిమర్రి సూర్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. వీరితో పాటు సొసైటీ డైరెక్టర్లుగా వి. యాదగిరి, సామల పెంటయ్య, వరకాల భాస్కర్, కె. శ్రావణ్, వి. యామినిసౌభాగ్యము ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ఎన్నికైన నూతన పాలకమండలి సభ్యులకు సీనియర్ ఇన్స్పెక్టర్ విజయసింహ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ నూతన అధ్యక్షురాలు వరకాల ప్రమీల మాట్లాడుతూ.. పాతబస్తీ సుల్తాన్ షాహిలోని అత్యంత పురాతనమైన తమ సొసైటీ సరైన ఆదరణ లేక గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు దన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొసైటీలకు ఎన్నికలు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. గుర్తింపు పొందిన సొసైటీల ద్వారా చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి లభించాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించేలా చొరవ చూపాలని ఆమె కోరారు. చేనేత రంగ అభివృద్ధికి నూతన పాలకవర్గంతో కలిసి తన వంతు శ్రమిస్తానని, భవిష్యత్తులో శ్రీ భద్రావతి చేనేత సహకార సంఘాన్ని ఒక ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దుతానని భరోసా ఇచ్చారు.నూతనంగా ఎన్నికైన పాలక మండలి ప్రతినిధులను చేనేత కార్మికులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కొత్త కార్యవర్గం క్రియాశీలకంగా పనిచేసి, నిరుపేద నేత కార్మికుల కుటుంబాల ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడాలని కార్మికులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఆదర్శ కాలనీలో ఓటరు నమోదు ఫారాల పంపిణీ

**- ఓటరు జాబితా సవరణకు ప్రజల సహకారం కోరిన సూపర్‌వైజర్ సంబరాజు**

రాజేంద్రనగర్,జులై 03 ( వార్త వేదిక సూర్య ) :



ఆదర్శ కాలనీలో శుక్రవారం సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సూపర్‌వైజర్ సంబరాజు ఆధ్వర్యంలో బీఎల్‌వోలు తిరుపతమ్మ, వెంకటేశ్వరమ్మ, యశోద 422, 423, 425 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబాన్ని కలిసి ఫారాలను ఎలా నింపాలి, ఏయే వివరాలు నమోదు చేయాలి, అవసరమైన ధ్రువపత్రాలు ఏమిటి అనే విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సంబరాజు మాట్లాడుతూ, ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించుకోవాలనుకునే వారు, పేర్లలో మార్పులు, చిరునామా మార్పు, ఫోటో సవరణ, తొలగింపులు వంటి అవసరాలు ఉన్న వారు సంబంధిత ఫారాలను పూర్తిగా నింపి నిర్ణీత గడువులోగా బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హ యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను ఒకసారి పరిశీలించి ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సవరించుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హ పౌరుడు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, స్థానిక ప్రజలు, ఓటర్లు పాల్గొన్నారు

## కస్టడీ నుంచి పరారైన గంజాయి కేసు నిందితుడు హర్యానాలో అరెస్ట్

**- సాంకేతిక ఆధారాలతో పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు.. నిర్లక్ష్యంపై అంతర్గత విచారణ**

రాజేంద్రనగర్, జులై 03 ( వార్త వేదిక సూర్య ) :



నార్సింగి పోలీస్ స్టేషన్ కస్టడీ నుంచి పరారైన అంతర్రాష్ట్ర గంజాయి కేసు నిందితుడు ముజఫర్‌ను సైబరాబాద్ పోలీసులు హర్యానాలో అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీస్ కమిషనర్ రమేష్ విలేకరుల సమావేశంలో వెల్లడిం చారు. కస్టడీ నుంచి తప్పించుకున్న నిందితుడిని తక్కువ సమయంలోనే సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో గుర్తించి అదుపులోకి తీసుకోవడం పోలీసుల సమన్వయానికి నిదర్శనమని పేర్కొ న్నారు.కొద్దిరోజుల క్రితం గంజాయి అక్రమ రవాణా కేసులో ముజఫర్‌ను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేసి విచారణ కోసం పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. అయితే విచారణ సమయంలో బాత్‌రూమ్‌కు వెళ్లిన నింది తుడు అక్కడి కిటికీ అద్దాలను పగులగొట్టి పోలీసుల కళ్లుగప్పి కస్టడీ నుంచి పరారయ్యాడు. పోలీస్ స్టేషన్ నుంచే నిందితుడు తప్పించుకోవడంతో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై విస్తృత గాలింపు చర్యలు చేపట్టింది.కమిషనర్ రమేష్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుడి కోసం రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ గాలింపు నిర్వహించాయి. సీసీటీవీ దృశ్యాలు, మొబైల్ ఫోన్ సిగ్నల్స్, సాంకేతిక ఆధారాలు, నిఘా వర్గాల సమాచారాన్ని విశ్లేషిస్తూ నిందితుడి కదలికలను నిరంతరం పర్యవేక్షించారు. ఈ క్రమంలో ముజఫర్ తన భార్యతో కలిసి ఢిల్లీ వైపు పారిపోతున్నట్లు సమాచారం అందడంతో ప్రత్యేక బృందాలు వెంటనే అప్రమత్తమయ్యాయి.

హర్యానా సరిహద్దులో ముజఫర్‌ను, అతని భార్యను పోలీసులు విజయవంతంగా అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. కేసుకు సంబంధించిన తదుపరి విచారణ కొనసాగుతోంది.ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ, నిందితుడు ఎంత చాకచక్యంగా తప్పించుకున్నా సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన నిఘా వ్యవస్థతో అతడిని వేగంగా పట్టుకోవడం సాధ్యమైందన్నారు. డ్రగ్స్ ముఠాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అలాగే కస్టడీ నుంచి నిందితుడు పరారయ్యే ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై అంతర్గత విచారణ నిర్వహించి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఓటర్లకు మరింత అవగాహన కల్పించాల్సి ఉంది

**ఎమ్మెల్యే - తీగుళ్ళ పద్మారావు గౌడ్**

సికింద్రాబాద్, జూలై 03(వార్త వేదిక సూర్య)



సికింద్రాబాద్ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన ఓటర్ల పేర్లు నమోదు చేసుకొనేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులకు బిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. అవసరమైన పక్షంలో ప్రజలకు ఉపకరించేలా సహాయతా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. చిలకలగూడా లో స్థానికులు ఏర్పాటు చేసిన సహాయతా కేంద్రాన్ని పద్మారావు గౌడ్ శుక్రవారం పరిశీలించారు. అదే విధంగా జోషి కాంపౌండ్ లో ఏనుమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియ ను పద్మారావు గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును జాబితాలో పొందేలా కృషి చేయాలని బిఎల్‌ఎ లు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. బిఆర్ఎస్ యువ నేత తీగుళ్ళ కిశోర్ కుమార్, సమన్వయకర్త రాజా సుందర్ , జహంగీర్ భాయి, సీనియర్ నాయకులు రాజేష్, పాక సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూళ్లకు దీటుగా సర్కారు బడులు

**24 లక్షల నిధులతో పాఠశాల అదనపు గదుల నిర్మాణా భూమి పూజ**

**కిచెన్ షెడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

మహబూబ్ నగర్ జులై 3 ( వార్తా వేదిక సూర్య ) :



కొత్తకోట మండల పరిధిలోని రాయిని పేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ తో కలిసి 24 లక్షల రూపాయల నిధులతో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం కిచెన్ షెడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని, అందులో భాగంగా ప్రైవేట్కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే మార్గమన్నారు.

ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన సౌకర్యాలతో పాటు అర్హత, అనుభవం కలిగిన టీచర్లున్నారని, విద్యార్థులు చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసిందని అన్నారు, విద్యనే తలరాతలను మారుస్తుందని, విద్యార్థులు మంచిగా చదువుకుని తమ కుటుంబానికి, తమ గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు.ఈ కార్యక్రమాలో ఉపాధ్యాయులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

మహబూబ్ నగర్ జులై 3 (వార్తా వేదిక సూర్య) :

మహబూబ్ నగర్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని అప్పనపల్లి 3వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంళ్లను నగర మేయర్ మమత శ్రీనివాస్ ప్రారంభించారు.అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ కాలనీలో ' సర్ 'ప్రక్రియపై విస్తృత అవగాహన కార్యక్రమం..

**- పోలింగ్ బూత్‌లను సందర్శించిన ఎమ్మార్వో బొమ్మ రాములు**

రాజేంద్రనగర్, జులై 03 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ కాలనీ పరిధిలో సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్ర మాన్ని విజయవంతంగా అమలు చేయడానికి శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మార్వో బొమ్మ రాములు 448, 449, 450, 451 పోలింగ్ బూత్‌లను ప్రత్యక్షంగా సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌ఓలు), బీఎల్‌ఏలు మరియు సంబంధిత సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓ సూపర్‌వైజర్ సరిత, బీఎల్‌ఓలు సురేష్, అరుణ, రాధిక, సరితతో పాటు బీఎల్‌ఏలు కొంపల్లి జగదీష్, ఎస్. స్వామి పి. రామారావు, కె. వెంకట రాములు, ప్రభాకర్ గౌడ్, సంతోష్ గౌడ్, ఉపేందర్ గౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శ్రీనివాస్ బాబు

కూకట్‌పల్లి, జూలై 03 (వార్త వేదిక సూర్య):



నూతనంగా ఏర్పడిన వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కిలారు శ్రీనివాస బాబు శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అధికారిక పూర్వకంగా ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా నియమితులైన కిలారు శ్రీనివాస బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా కష్టపడి పని చేసే నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని మరోసారి రుజువైందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో నూతనంగా ఏర్పడిన వసంత నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ కు, డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు, పిసిసి ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ లతో పాటు తనకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చెయకుండా డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీ పటిష్టకు కృషి చెస్తానన్నారు.

## మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు

కుత్బుల్లాపూర్, జూలై 03 (వార్త వేదిక సూర్య):



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ని నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు పొందారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నూతన డివిజన్ అధ్యక్షులకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ మర్యాదపూర్వక సమావేశంలో చౌడా శ్రీనివాసరావు, సిహెచ్ బుచ్చిరెడ్డి, నాగిల్ల శ్రీనివాస్, రఘు రెడ్డి, చిలుక, సత్యం, శ్రీనివాసరెడ్డి, బాల్ రెడ్డి, ఉలిపి శ్యామ్, టిల్లు, శ్రీకాంత్, రాజిరెడ్డి, అంజి యాదవ్, వెంకటేష్, గోపాల్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.






## ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి

### అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.6 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత

నాగర్‌కర్నూల్ జులై 3 ( వార్తా వేదిక సూర్య ) :

బిజినేపల్లి మండల పరిధిలోని వెల్గొండ గ్రామానికి చెందిన డి.రామ్ రెడ్డి వినికిడి సమస్యతో బాధపడుతూ కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డిని కలిసి తమ పరిస్థితిని వివరించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు...

వారి విజ్ఞప్తిపై ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.6,00,000 (ఆరు లక్షలు) విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) మంజూరు చేయించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఈఎన్‌టీ ఆస్పత్రి, కోటిలో కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స కోసం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,డి.రామ్ రెడ్డి గారు విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకుని త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గారి చొరవతో రూ.6 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు కావడంతో బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బిజినపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిదండ నాగేష్ ,భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో తల్లి, ఏడాది బాలుడు అదృశ్యం

రాజేంద్రనగర్, జులై 03 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ తన ఏడాది కుమారుడితో అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం, సిరిగిరి మంజుల (22) జూలై 2వ తేదీ తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో తన ఏడాది కుమారుడు ఠాగూర్‌తో కలిసి ఇంటి బయటకు వెళ్లింది. చిన్నారికి డైపర్ మార్చేందుకు బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో వారు ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మంజుల ఎత్తు సుమారు 5.5 అడుగులు, గోధుమ వర్ణం కలిగి ఉండగా, తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలదు. ఏడాది వయస్సు గల ఠాగూర్ ఎత్తు సుమారు 2 అడుగులు, తెల్లని వర్ణం కలిగి ఉన్నాడు. వీరిద్దరి ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా ఆర్జీఐఏ పోలీసులను వెంటనే సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## అవగాహన సదస్సు

నల్గొండ టౌన్ జులై 3 వార్త వేదిక సూర్య



అవగాహన సదస్సు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి బూత్ స్థాయి అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అలాగే ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ధనలక్ష్మి సిల్క్ చేనేత సహకార సంఘం ఎన్నికల బరిలో దోర్నాల నారాయణ

గట్టుప్పల.జులై 3.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల ది. ధనలక్ష్మి సిల్క్ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో దోర్నాల నారాయణ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. సర్పంచ్ నామని జగన్నాథం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమల్ల శ్రీశైలం, మాజీ జడ్పీటీసి, నామని గోపాల్ ,దోర్నాల చంద్రమౌళి, నామని శివరాములు, నామని బుచ్చయ్య, చెరిపెల్లి సత్తయ్య, ఇడం వెంకటేశం, తిరందాసు గోవర్ధన్, తదితరులు

## శ్రీ అంజనేయ స్వామి ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న వడ్త్య రమేష్

దేవరకొండ జులై 3 (వార్తా వేదిక సూర్య ):-

చందంపేట మండలం ఉస్మాన్ కుంటా గ్రామ పంచాయతీ పరిధిలో నూతన నిర్మించిన ఆలయ శ్రీ అంజనేయ స్వామి ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బీ ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం వారిని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉస్మాన్ కుంటా గ్రామస్థులు లోటవత్ బీమా నాయక్, కేతవత్ రమేష్, గుడి పూజారి లోటవత్ దాస్రు , ఉప సర్పంచ్ హాతిరం, చందా నాయక్ , బుజ్జి బాబు, నేనావత్ నరసింహ నాయక్, ఎన్ ఎన్ చారి, ఉప సర్పంచ్ విజయ్ నాయక్, నోముల మహేశ్, జీవన్, శివ,తదితరులు పాల్గొన్నారు

# ఓటరు జాబితా సవరణలో భాగస్వాములు కావాలి

### మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, జులై 03(వార్త వేదిక సూర్య)



కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా సీతాఫలమండి ప్రాంతంలో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల విస్తృతంగా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ)తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేటర్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. సామల హేమ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, పేర్లు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఫారాలను నింపాలని సూచించారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న ఫారాలను మూడు రోజుల తర్వాత బీఎల్ఓలు తిరిగి సేకరిస్తారని, అందువల్ల ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేసి అందించాలని ఆమె తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగిపోవడం, వివరాల్లో తప్పులు ఉండడం వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఓటరు సవరణ ప్రక్రియలో పారదర్శకత,ఉండేలా బీఎల్ఓలు, బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేయించుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓ రేవతి,నాయకులు గగన తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ స్వాప్నికుడు కామ్రేడ్ అలుగుబెల్లి

### సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

నల్లగొండ బ్యూరో, జులై 3 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకులు, రైతు -కూలీ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ అలుగుబెల్లి వెంకట నర్సింహారెడ్డి 4 వ వర్ధంతి సందర్భంగా కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలోని బూరుగు అంజయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (యం-యల్ ) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అలుగుబెల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (యం-యల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు -కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి లు మాట్లాడుతూ..తొలితరం విప్లవ కమ్యూనిస్ట్ కామ్రేడ్ అలుగుబెల్లి నాటి నిజాం నవాబ్, రాజాకార్ల ఆగడాలకు, దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా పీడితులను ఐక్యం చేసి దిక్కార స్వరాన్ని వినిపించాడని అన్నారు. విద్యార్థి దశలోనే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి విద్యార్థులను కూడగట్టి తరగతులు బహిష్కరణ చేశాడని వారు అన్నారు. కమ్యూనిస్ట్ ఆంధ్ర మహాసభ పిలుపునందుకొని సూర్యాపేట తాలూకా దళానికి కామాండర్ గా ఉద్యమానికి నాయకత్వం వహించాడని కొనియాడారు. శత్రు క్యాంపు కార్యాలయాలపై మెరుపుదాడులు చేయడంలో, దొరలు భూస్వాముల, దోపిడీని అరికట్టడంలో క్రియా శీలకంగా పని చేశాడని అన్నారు.1951 న తెలంగాణ సాయుధ పోరాటానికి విరమణ ప్రకటించిన కమ్యూనిస్ట్ నాయకత్వం వైఖరిని ఖండించి విప్లవ మార్గం ఎంచుకున్నాడని, 1967 నక్సల్బరీ పంథా వైపు దృఢంగా నిలిచాడని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా విప్లవోద్యమ విస్తరణ కోసం అలుగుబెల్లి, కాకి లక్ష్మారెడ్డి, తదితరులు ఎంతో కృషి చేశారని అన్నారు. అలుగునెల్లి విప్లవ ప్రస్థానంలో అనేక నిర్బంధాలు, జైలు జీవితాలు, కేసులు, శత్రు దాడులను ఎదుర్కొని విప్లవోద్యమంలో పీడిత ప్రజల కోసం పని చేశాడని, భూమి లేని పేదలకు భూములు పంచాడని అన్నారు. నేడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఫాసిస్ట్ పాలనను వేగవంతం చేసిందని, కార్పొరేట్ కు రాయితీలిస్తూ, ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలను దోపిడీ చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగాలని నిర్వీర్యం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని, ప్రశ్నించే శక్తులను నిర్బంధించి, విప్లవకారులను అత్యంత క్రూరంగా హత్యలు చేసిందని అన్నారు. ఈ విదానాలకు వ్యతిరేకంగా నేటి తరం ప్రజా ఉద్యమాలను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్ ) న్యూడెమోక్రసీ నాయకులు బూరుగు సత్తయ్య, ఊయాల పాపయ్య, సూరారం ముత్తాయ్య, గద్దపాటి అంజయ్య, బింగి నర్సయ్య, నాగులపాటి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపిఎస్ చర్లపల్లి పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం



నల్లగొండ బ్యూరో, జులై 3 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా చర్లపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ చర్లపల్లి పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయులు డి.వి.ఎస్. ఫణికుమార్ ఆధ్వర్యంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రీ-ప్రైమరీ విద్య చిన్నారి జీవితానికి బలమైన పునాది అని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, మంచి అలవాట్లు, నైతిక విలువలు పెంపొందించడం ద్వారా వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు నేడు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ విద్య, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

కార్యక్రమంలో మండల విద్యాధికారి అరుంధతి, పి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు నారాయణ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి జానా రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దొడ్డి రమేష్, పి.ఆర్.టి.యు పత్రిక సబ్ ఎడిటర్ గాదె వెంకట్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పోలే వెంకటయ్య, రాష్ట్ర సోషల్ మీడియా వైస్ చైర్మన్ పకీరు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి రెడ్డి, నల్లగొండ మండల, అర్బన్ శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బత్తుల భాస్కర్ ,బొడ్డు నాగయ్య, వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, కదారి కృష్ణ, ఏళ్ల వెంకటరమణారెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్ రెడ్డి,తిరందాసు సత్తయ్య, మునుగోడు అధ్యక్షులు యూసఫ్ పాషా, తరాల దేవయ్య , కొసనం కరుణాకర్ రెడ్డి,రామకృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి వారి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. అనంతరం అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఘనంగా భారతీయ క్రైస్తవ దినోత్సవం

### బిషప్ దుర్గం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు

నల్లగొండ బ్యూరో, జులై 3 (వార్తా వేదిక సూర్య )

సూర్యాపేట పట్టణ కేంద్రం 5 వ వార్డు, శాంతినగర్ లో తన నివాసంలో తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జూలై 3 ని భారతదేశంలో “ఇండియన్ క్రిస్టియన్ డే” లేదా “యేసు క్రీస్తూ భక్తి దివస్” గా జరుపుకుంటరని, 52 ఏ.డి లో భారతదేశానికి సువార్తను తీసుకువచ్చిన సెయింట్ థామస్ (అపొస్తలుడైన తోమా) జ్ఞాపకార్థం ఈ రోజును ఎంపిక చేశారని, క్రైస్తవ చరిత్రను, భారతదేశంలో వారి సాంస్కృతిక సేవలను ఈ రోజున స్మరించుకుంటారని ఇండియన్ క్రిస్టియన్ డే 2021 లో భారతదేశంలోని అన్నీ క్రైస్తవ సంఘాల నాయకులు ఏకగ్రీవంగా ఈ దినోత్సవాన్ని ప్రకటించారని క్రీస్తు శిష్యుడైన తోమా భారతదేశంలోని కేరళ ప్రాంతానికి వచ్చి, ఆ తర్వాత 72 ఏ.డి లో చెన్నై (మైలాపూర్) వద్ద హతసాక్షి అయ్యారని అన్నారు.

భారతదేశ సంస్కృతిలో భాగస్వాములుగా ఉంటూ, యేసుక్రీస్తు సందేశాన్ని భారతదేశంలో 2,000 సంవత్సరాల క్రైస్తవ చరిత్రను గుర్తుచేసుకోవడం దీని ముఖ్య ఉద్దేశం అని ఈ రోజును ప్రపంచవ్యాప్తంగా కూడా సెయింట్ థామస్ డే గా జరుపుకుంటారని, మొట్టమొదట క్రైస్తవ విశ్వాసంలోకి మారింది బ్రాహ్మణ సహోదరులు వారి కుటుంబ సభ్యులు ప్రస్తుతం కొన్ని కోట్ల మంది క్రైస్తవ సన్మార్గం, శాంతి మార్గములో నడుస్తున్నారని అన్నారు. భారతదేశ అభివృద్ధిలో, విద్య, వైద్య, సేవా రంగాల్లో క్రైస్తవ సమాజం చేస్తున్న సాంస్కృతిక సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని, అందరూ సోదరభావంతో, శాంతియుతంగా మెలగాలని ఆయన పిలుపునిచ్చారు.

# నాణ్యమైన వైద్యం అందించాలి

### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జులై 3 (వార్తా వేదిక సూర్య):-



పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లెపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరక్ష తల్లి--పిల్లల ఆసుపత్రిని మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సేవలందించాలని సూచించారు. వైద్య సేవల్లో మానవత్వం, బాధ్యతతో వ్యవహరించాలని, ప్రతి రోగికి మెరుగైన చికిత్స అందేలా కృషి చేయాలని కోరారు. ఆసుపత్రి అభివృద్ధి చెందుతూ ప్రజలకు విశ్వసనీయమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## జన చైతన్య కాలనీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతి

రాజేంద్రనగర్, జులై 03 ( వార్త వేదిక సూర్య ) :

మణికొండ చిత్రపురి కాలనీ పరిధిలోని జన చైతన్య కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నార్సింగి సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్ శివప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో నూతన రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలని వారు కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ వి. వంశీ కృష్ణ, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి. రామానందం, రామకృష్ణ రెడ్డి, లక్ష్మీ, గంగాధర్, శ్రీరాములు, శ్రవణ్ సహకరించారు. కాలనీ వాసుల సంక్షేమం, అభివృద్ధి కోసం సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ప్రతినిధులు తెలిపారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పిస్తున్న బిఆర్ఎస్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 03(వార్త వేదిక సూర్య)



ఎస్ఐఆర్ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ శుక్రవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ కింటి కాలనీ, పలు ప్రాంతాల్లో బిఎల్ఓ అఖిల తో కలిసి పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలోని వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మహబూబ్ నగర్ జులై 3 ( వార్తా వేదిక సూర్య ) :



నారాయణ పేట్ జిల్లా గుండుమాల్ మండల పరిధి లోని బోగారం గ్రామానికి చెందిన తిమ్మని మొగుల య్య ఆరోగ్యం బాగా లేకపోవడంతో హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది ఇంటికి రావడం జరిగింది. అతని ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఎంతో కొంత మెడిసిన్స్ కోసం అయినా చేద్దామని వాట్సాప్ గ్రూప్ సందేశంతో స్పందించిన మానవీయ హృదయంతో కొంతమంది స్పందించడం జరిగింది. జమ అయిన 11,600 పదకొండు వేల ఆరు వందల రూపాయలు బాధితుడికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, ఉమ్మడి కోస్గి మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రమోద్, గండీడ్ గ్రామ ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య కొడంగల్ తాలూకా అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి గౌరగల్ల కృష్ణ మౌర్య,సీనియర్ నాయకులు పల్లె పెద్ద కొండయ్య, పుల్లని కృష్ణయ్య పల్లె తిరుమలయ్య, పల్లె పెద్ద రాములు పల్లె చిన్న రాములు బర్ల చెన్నయ్య ముదిరెడ్డి పల్లి బాలరాజ్, పల్లె అజయ్ పల్లె శ్రీను కవిత వెంకటమ్మ సాయమ్మ సంతోష తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ ఫైనాన్స్ సర్వీస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అక్కెం రాఘవేందర్ యాదవ్

రాజేంద్రనగర్, జులై 03 ( వార్త వేదిక సూర్య ) :

జల్‌పల్లి శ్రీరామ కాలనీలో లక్కీ ఫైనాన్స్ సర్వీస్ నూతన కార్యాలయం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అక్కెం రాఘవేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కెం రాఘవేందర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, విశ్వసనీయమైన ఆర్థిక సేవలు అందించే సంస్థలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. లక్కీ ఫైనాన్స్ సర్వీస్ ప్రజల విశ్వాసాన్ని పొందుతూ మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి మైస్ రెడ్డి, పురుషోత్తం, గాజుల నరేష్ యాదవ్, కొత్త నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

మహబూబ్ నగర్ జులై 3 (వార్తా వేదిక సూర్య ) :

రాజాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామపంచాయతీలోని తిమ్మరెంటి తండాకు చెందిన సభవాట్ తర్యా కూతురు సంధ్య వివాహానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి వారు నూతన దంపతులను ఆశీర్వదించి వారికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్, రూప్ సింగ్ నాయక్, దేవ్యా నాయక్, రాజేష్ నాయక్ మరియు యువసేన సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ఆహ్వానం

నాగర్ కర్నూల్ జులై 3 (వార్తా వేదిక సూర్య ) ;

కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు టిఏఎస్ కే, సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలకొండ పల్లిలో శనివారం జూలై 4 ప్రారంభంకానున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని వినయపూర్వకంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడే ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో.. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మాజీ పి.సి.సి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డి.సి.సి జిల్లా ఉపాధ్యకులు భూపతి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యకులు విజయ్ కుమార్ రెడ్డి, యాట నరసింహ,పట్టణ అధ్యకులు రాహుల్,సీనియర్ నాయకు సురభి వెంకటేశ్వర్ రావు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
04, జులై 2026
సంపుటి : 2 సంచిక : 45
Follow:

# కొండమల్లేపల్లిలో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ జన్మదినోత్సవం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం



దేవరకొండ జూలై 3 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, ప్రజల అభిమాన నాయకులు, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ( ఎన్ ఎస్ యు ఐ ) ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సతీమణి నేనావత్ జ్యోతి ప్రసన్న బాలు నాయక్ యువజన నాయకులు నేనావత్ దేవరన్ నాయక్ హాజరై రక్తదాతలను అభినందించారు

అనంతరం వారు మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, ఒక వ్యక్తి చేసిన రక్తదానం అనేకమంది ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. యువత సేవా భావంతో ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశయాలకు అనుగుణంగా యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు

ఈ రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో యువకులు, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వైద్య సిబ్బంది, రక్తదాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యువజన ప్రతినిధులు ప్రజాప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



## ఎర్ర పెద్ద ఇద్దయ్య నీ పరామర్శించిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూలై 3 (వార్తా వేదిక సూర్య ):-

గుడిపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎర్ర యాదగిరి తండ్రి ఎర్ర పెద్ద ఇద్దయ్య ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఎర్ర పెద్ద ఇద్దయ్య నీ దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూలై 3 (వేదిక సూర్య వార్తా):-



గుడిపల్లి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఓర్సు బిక్షపతి - లక్ష్మమ్మ దంపతుల కుమారుడు హరీష్ పూజిత ల వివాహ రిసెప్షన్ అంగడిపేట సాయిమణికంఠ పంక్షన్ హాల్ లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ జన్మదిన వేడుకలు

దేవరకొండ జూలై 3 (వార్తా వేదిక సూర్య ):-



దేవరకొండ పట్టణంలో శుక్రవారం రోజున దేవరకొండ శాసనసభ్యులు నాయక జన్మదిన వేడుకలు సందర్భంగా వృధాశ్రమములో బ్రేడ్, పండ్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో దేవరకొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మారుపాకుల సురేష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా,దేవరకొండ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీ లోకసాని శ్రీధర్ రెడ్డి,, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్,పొన్నబోయిన సైదులు, కౌన్సిలర్లు రాయిస్, సాయి చంద్ర, గాజుల మురళి,నజీర్, సామలయ్య, ఆంకూరి ప్రసాద్, బచ్చనమోని కోటి,కదారి అంజి,గోవిందు,యువజన కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు,యువజన కాంగ్రెస్ నాయకులు ఉమర్, మూడవత్ సాగర్, నేనావత్ పాండు, దుబ్బ చరణ్,పోతురాజు ధనరాజ్,కొర్ర మహేందేర్,సాయినాథ్ రెడ్డి, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మీ-సేవ కేంద్రాల్లో అధిక చార్జీలు వసూలు చేయవద్దు

### ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, జులై 3 (వార్తా వేదిక సూర్య )

మీ-సేవ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన యూజర్ చార్జీలకే సేవలు అందించాలని, ప్రజల నుండి ఎట్టి పరిస్థితుల్లో అధిక చార్జీలు వసూలు చేయవద్దని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మీ-సేవ కేంద్రాల ఆపరేటర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మీ-సేవ కేంద్రాల యజమానులు, ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. మీ-సేవ ద్వారా అందించే సేవలకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన చార్జీల రేట్లు వెంటనే అమల్లోకి వచ్చాయని తెలిపారు. అయితే కొన్ని ప్రాంతాల్లో నిర్ణయించిన రేట్ల కంటే అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారమే చార్జీలు తీసుకోవాలని, అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక వ్యక్తికి సంబంధించిన పత్రాల స్థానంలో మరొకరి పత్రాలను నమోదు చేయడం వంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మీ సేవలో డాక్యుమెంట్ల కోసం దరఖాస్తు చేసేటప్పుడు వివరాలను ఒకటికి రెండు, మూడు సార్లు పరిశీలించి సరైన సమాచారం నమోదు చేయాలని తెలిపారు.

విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థుల ప్రవేశాలు, సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు మీ -సేవ అందించే సేవలను వినియోగించుకుంటారని, వారి నుండి ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయవద్దని కలెక్టర్ ఆదేశించారు.మీ -సేవ కేంద్రాలు నిర్ణీత సమయపాలన పాటించాలని, ఏదైనా కారణంతో కేంద్రం ఎక్కువ సమయం ఉండవలసి వస్తే సంబంధిత తహసీల్దార్‌కు సమాచారం అందించి ప్రజలకు ముందుగానే తెలియజేయాలని చెప్పారు. మిర్యాలగూడ రోడ్డులోని టూ బీహెచ్‌కే కాలనీ, గొల్లగూడ ప్రాంతాల్లో కొత్త మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోలన్నారు.పాఠశాల విద్యార్థులకు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలు తదితర సేవలను మీ సేవ కేంద్రాల ద్వారా సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో రెవిన్యూ అధికారి దశరథ, మీసేవ జిల్లా అధికారి రాజశేఖర్, ఈడీఎం దుర్గారావు, ఏపీ డి శ్రవణ్ కుమార్, మీసేవ జిల్లా అధ్యక్షుడు రవి, మీసేవ ఆపరేటర్లు యాజమాన్యాలు పాల్గొన్నారు.






## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం


దేవరకొండ జూలై 3 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ( ఎన్ ఎస్ యు ఐ ) మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజానికి అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా చేయడం, యువతలో రక్తదానంపై అవగాహన పెంపొందించడం, మానవతా సేవా భావాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటిచెప్పారు

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ జనరల్ సెక్రటరీ డా. యేకుల రాజారావు గారు, యేకుల సురేష్, పంబాల పర్వతాలు, దినకర్, సేవా నాయక్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్య సిబ్బంది పాల్గొని రక్తదాతలను అభినందించారు. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని, ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని వారు పిలుపునిచ్చారు

## ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ జూలై 3 (వార్తా వేదిక సూర్య ):-



శుక్రవారం రోజున చందంపేట మండలంలోని ఉస్మాన్ కుంట గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఆ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖాసంతోషాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు

అదే విధంగా ఆలయం నిర్మాణంలో ఉన్నప్పుడు గ్రామ ప్రజల కోరిక మేరకు ఆలయ ప్రాంగణంలో త్రాగునీరు కొరకు బోరు వేయించడం జరిగింది.. బోరు వేయించి అదే విధంగా మా గ్రామానికి సహాయ సహకారాలు అందిస్తున్న నరసింహారెడ్డి గారికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, తిరుపతి రెడ్డి, సత్తిరెడ్డి, బీమా నాయక్, రమేశ్, హథీరాం, పూజారి దసురు, మేగ్య నాయక్, వెంకులు, శేఖర్, శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కాలేజీలకు చాక్ పీసులు కూడా సప్లయ్ చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం - బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ జూలై 3(వార్త వేదిక సూర్య ):-



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, ప్రభుత్వ కాలేజీలకు కనీస అవసరమైన చాక్ పీసులు కూడా సరఫరా చేయలేని దుస్థితికి తీసుకువచ్చిందని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ తీవ్రంగా విమర్శించారు.

విద్యాశాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్దే ఉంచుకున్నప్పటికీ, ప్రభుత్వ కాలేజీలకు అవసరమైన కనీస నిధులు కూడా విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## ఘనంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు

దేవరకొండ జూలై 3 (వార్తా వేదిక సూర్య:-

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారితో పాటు వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న గారికి, కుమారుడు దేవరన్ నాయక్ గార్లను పుష్పగుచ్చాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, గజమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన "నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారికి, నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

"ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి గ్రామ అభివృద్ధి, ప్రతి కుటుంబ సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉన్న కైలాష్ నేత , దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, జులై 3 (వార్తా వేదిక సూర్య )

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్య అందించి, వారిని ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఉదయాదిత్య భవన్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనందున ప్రతి అధికారి, ఉపాధ్యాయుడు స్పష్టమైన డ్యూటీ ప్లాన్‌తో పనిచేయాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులను సులభంగా చేర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల చేరికల విషయంలో ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న పిల్లల వివరాలను సేకరించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందేలా చూడాలని తెలిపారు. విద్యార్థులకు ఆధార్ కార్డులు, జనన ధ్రువపత్రాలు, నివాస, కుల ధ్రువపత్రాలు అవసరమైన చోట తహసీల్దార్ల సహకారంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల సమావేశాల్లో ఆధార్ నమోదు, ఇతర ధ్రువపత్రాల అంశాలపై అవగాహన కల్పించి వారి అభిప్రాయాలను తీసుకోవాలని పేర్కొన్నారు.

ఎఫ్ఆర్ఎస్ ప్రక్రియపై ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ నమోదు, యూనిఫాం ,స్కావెంజర్ తదితర ప్రక్రియలను నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ నమోదు చేసిన తర్వాత విద్యార్థులను పాఠశాల వెలుపలికి పంపకుండా, వారి భద్రతకు ఉపాధ్యాయులే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం 25 మంది విద్యార్థులు ఉండేలా ఎన్రోల్మెంట్ పెంచాలని ఆదేశించారు. ప్రతి ప్రీ-ప్రైమరీ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచేందుకు ఉపాధ్యాయులు చురుకుగా పనిచేయలన్నారు. చిన్నారులకు ప్రాథమిక దశ నుంచే సమానమైన, నాణ్యమైన విద్య అందించి వారి ఆలోచనా సామర్థ్యం, పెరిగేలా చూడాలని అన్నారు. ప్రీ-ప్రైమరీ పాఠశాలలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, ఇన్‌స్టాగ్రామ్ తదితర మాధ్యమాలను వినియోగించి తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంచాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని, పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి యాప్‌లో వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, గుడ్డు, బియ్యం, రాగిజావ వంటి పోషకాహారం క్రమం తప్పకుండా అందేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని ఆదేశించారు. వంటశాలలు, భోజన పాత్రలు, నిల్వ గదులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, కొత్త డిజైన్‌తో వంటశాలలను నీట్‌గా నిర్వహించాలని సూచించారు. పాత సామగ్రిని అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని, వంట సామగ్రి సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు.

ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, మాట్లాడడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను సాధించేలా సర్వే ఆధారంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో విద్యార్థులు చదవగలిగేలా, రాయగలిగేలా, మాట్లాడగలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేయాలని, ఒలింపియాడ్‌లు, పోటీ పరీక్షలు, ఇతర కాంపిటీటివ్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయం సాధించేలా శిక్షణ ఇవ్వాలని తెలిపారు.విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన బడ్జెట్ విషయంలో అధికారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పిల్లల కోసం అవసరమైన నిధులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రైవేట్ విద్యార్థులతో పోటీపడి గెలిచేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు ,ఎంఈఓ లు ,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు .

# చిన్న కందుకూరు స్టేజ్ వద్ద నూతన బస్టాండ్ ప్రారంభం





**యాదగిరిగుట్ట జులై 03 (వార్త వేదిక సూర్య)** :యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు స్టేజ్ వద్ద నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ బస్టాండ్‌ను దివంగత శ్రీమతి గుంటుకు యశోధమ్మ -- యాదగిరి రెడ్డి గార్ల జ్ఞాపకార్థం జనగాం శ్రీ ఉపేందర్ రెడ్డి స్వంత నిధులతో నిర్మించి సమాజానికి అందించడం అభినందనీయమని బీర్ల అయిలయ్య కొనియాడారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణికులు ఎండ, వర్షాలకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బస్టాండ్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాగే దాతృత్వంతో ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాన్ని అందించిన జనగాం ఉపేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, దాత కుటుంబ సభ్యులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**సూర్యాపేట జాయింట్ కలెక్టర్ హరిసింగ్ క్షేత్రస్థాయిలో పరిశీలన**

**మోత్కూరు, జూలై 03 ( వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నమోదు ప్రక్రియను పారదర్శకంగా,వేగవంతంగా నిర్వహించాలని సూర్యాపేట జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) హరిసింగ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని కొండగడప,పాటిమట్ల గ్రామాలల్లో ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌వోలు ఎన్యుమరేషన్ ఫారాలను ఇంటింటికీ పంపిణీ చేయాలని, ఓటర్లకు ఫారాలు నింపే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా అవసరమైన పత్రాలతో బీఎల్‌వోలకు సహకరించి నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని హరిసింగ్ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి. జ్యోతి, ఆర్.ఐ.సుమన్ బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి



**మోత్కూరు, జూలై 03 ( వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ ఉపాధ్యాయులకు పాఠశాలలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఉపాధ్యాయుల సమస్యలను పక్కదారి పట్టించడమేనని పి.ఆర్.టి.యు జిల్లా నాయకులు పంచాయతీ రాజ్ మాసపత్రిక సబ్ ఎడిటర్ ధర్మారపు వెంకటయ్య తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ తినడానికి తిండి లేని అనేక మంది ప్రభుత్వ పాఠశాలకు పేద విద్యార్థులను పంపిస్తున్నారని ఆయా విద్యార్థులకు నాణ్యమైన మెనూతో మధ్యాహ్నం భోజనం అందిస్తే చాలని, ఏ ఉపాధ్యాయుడు కూడా మధ్యాహ్నం భోజనం అడగలేదన్నారు. ఉపాధ్యాయులకు అవమానకరంగా ఉండే ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు ఉన్న 6 పెండింగ్ డీ.ఏలను సత్వరమే విడుదల చేయాలని, న్యాయబద్ధంగా రావాల్సిన పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్ మెంట్ ను ఆగస్టు 2026 విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేయాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రజల దృష్టిలో చులకన చేసే నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ప్రభుత్వ విద్యా రంగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే పి.ఆర్. టి.యు. పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# అడ్డగూడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా లింగాల నర్సిరెడ్డి





**అడ్డగూడూరు, జూలై03(వార్త వేదిక సూర్య ) :** అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా డి.రాపాక గ్రామానికి చెందిన లింగాల నర్సిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లింగాల నర్సిరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉమ్మడి జిల్లా మంత్రులకు అలాగే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు డీసీసీ అధ్యక్షులు బిర్లా ఐలయ్య కి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కట్టుబడి, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలపరిచేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు..

# వలిగొండ - తొర్రూరు హైవే పై రోడ్డు ప్రమాదాలు నివారించాలి



**వలిగొండ; జులై 3 ( వార్తా వేదిక సూర్య ) :** వలిగొండ తొర్రూరు హైవే ల పై వివిధ గ్రామాల చౌరస్తాల వద్ద స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేయాలని తెలంగాణ క్రాంతి దళ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రామన్న, జక్కల మత్స్యగిరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలిగొండ తొర్రూర్ రహదారుల అత్యంత ప్రమాదకరంగా మారి హైవేల పై వస్తున్న వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణం చేస్తూ వివిధ గ్రామాల మధ్య ఎటువంటి యూటర్న్ యూటర్న్ సదుపాయం ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు డీ కొట్టుకుని చాలామంది ప్రజలు ప్రమాద బారి నుండి మృత్యువాత పడుతున్నారు మరియు తీవ్రంగా క్షతగాత్రులు అవుతున్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే వివిధ గ్రామాల కూడలిలో అండర్ ప్రాసిక్ ను ఏర్పాటు చేసి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి వాహన వేగ పరిమితులను నిర్ణయించాలి వాహనదారుల ప్రమాదాలను అరికట్టాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దమనబోయిన పాండు, గండు మల్లేష్, జక్కుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో బర్రె మృతి



**మోత్కూరు, జూలై 03 (వార్త వేదిక సూర్య.):** మండలంలోని ముషిపట్ల గ్రామానికి చెందిన కేమిడి మల్లేష్ కు చెందిన బర్రె శుక్రవారం సాయంత్రం ఊరి చివరకు మేతకు తీసుకెళ్లిన. నేపథ్యంలో. విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. ఈ బర్రె విలువ సుమారు 60 వేలు ఉంటుందని రైతు మల్లేష్ తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన రైతు సైదులు బర్రె అకాల మృతి చెందడంతో ఆ రైతు కన్నీరు మున్నీరవుతున్నారు. తమ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# తడి పొడి చెత్త వేర్వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలి

**- కౌన్సిలర్ వెంకన్న గౌడ్**



**మోత్కూరు, జూలై 03 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు గాంధీనగర్‌లో ఫ్రైడే--డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఆ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా,చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం ఫ్రైడే--డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఇళ్లలో ఇంటి పరిసరాలల్లో, కూలర్లు, డ్రమ్‌లు, కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించి తమ ఇళ్లు, కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 12 వార్డు కౌన్సిలర్ మెంట రమణ నగేష్,, వార్డు ఆఫీసర్లు సంధ్యారాణి, కిరణ్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ ఎన్ .ఎస్.యు.ఐ.మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను, నాయకులు షాకీర్ రాహుల్, బందెల రవి,మున్సిపల్ సిబ్బంది నరేందర్ డిఎల్ఓ సతీష్ తదితరులు

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాలరాజు గౌడ్



**మోత్కూరు, జూలై 03 ( వార్త వేదిక సూర్య):** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన రాచకొండ బాలరాజు గౌడ్ నియమితులయ్యారు. శు క్రవారం ఈ మేరకు పిసిసి అధ్యక్షులు బి మహేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక పత్రాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చేతుల మీదుగా. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో బాలరాజు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తన నియమానికి సహకరించిన డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్య,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ పేట స్టేజి వద్ద అన్ని డిపోల బస్సులు ఆపాలి: అఖిలపక్ష నాయకుల ధర్నా



**ఆత్మకూరు (ఎం), జూలై 03, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం రహీంఖాన్ పేట స్టేజి వద్ద అన్ని రకాల ఆర్టీసీ బస్సులను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. సుమారు పది గ్రామాలకు కూడలిగా ఉన్న రహీంఖాన్ పేట వద్ద బస్సులు ఆగకపోవడం వల్ల స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ సమస్యపై పలుమార్లు డిపో మేనేజర్లకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు విన్నవించినా ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. కరోనాకు ముందు నడిపిన బస్సులన్నింటినీ పునరుద్ధరించి, యధావిధిగా నడపాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న ఎస్ఐ లక్ష్మీనారాయణ చొరవ తీసుకున్నారు. ఆయన వివిధ డిపో మేనేజర్లతో ఫోన్లో మాట్లాడి, సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో అఖిలపక్ష నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల ముత్యాలు, పాశికంటి లక్ష్మీనరసయ్య, మారుపాక వెంకటేష్, నయీమ్, కూరేళ్ల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ ఆందోళన కార్యక్రమానికి మద్దతుగా వివిధ గ్రామాల సర్పంచ్‌లు సుధగాని కళావతి లింగయ్య, గడ్డం ముత్తమ్మ, సంగపాక శ్రీవాణి మహేష్, ఘనగాని మాధవి మల్లేష్ గౌడ్, నరుముల రామలింగయ్య, ఎరుకల యతీశ్వర్ గౌడ్, గడ్డం అశోక్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కలువల నరసయ్య, మారుపాక అంజయ్య, జక్క దయాకర్ లతో పాటు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నర్సిరెడ్డి నియామకం



**మోత్కూరు/ అడ్డగూడూరు జూలై 03 ( వార్త వేదిక సూర్య ):** అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండలం లోని డి రేపాక గ్రామానికి చెందిన లింగాల నర్సిరెడ్డిని నియమిస్తూ పిసిసి అధ్యక్షులు బి. మహేష్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ. చేశారు. ఈ నియమక పత్రాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేతుల మీదుగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం తన శాయ శక్తులుగా కృషి చేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన డిసిసి అధ్యక్షులు బీర్ల అయిలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
జులై 4, 2026
సంపుటి : 2, సంచిక : 45
Follow:




# యాదాద్రిలో వైభవంగా ఊంజల్ సేవ

**యాదగిరిగుట్ట జులై 03 (వార్త వేదిక సూర్య) :** శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ఆండాలమ్మ ఊంజల్ సేవా ఉత్సవం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామునే వేకువజామున సుప్రభాతంతో స్వామి అమ్మవార్లకు పూజలు చేశారు. నిత్య పూజలతోపాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులను పూజించిన పూజారులు బాలాలయంలో ఆర్జిత పూజలను చేపట్టారు. ఉత్సవ మూర్తులకు పాలాభిషేకం చేసి దర్శన మూర్తులకు స్వర్ణ పుష్పాలను అర్పించారు. సాయంత్రం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఊంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. వివిధ రకాల పూలమాలలతో అలంకరించి, సుమారు ఒక





గంట పాటు వేదమంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి సమర్పించారు. అంతకు ముందు అమ్మవారి సేవను బాలాలయ తిరువీధుల్లో ఊరేగించారు. ఈ ఉత్సవంలో ఆలయ అధికారులు, భక్తులు, మహిళలు పాల్గొని ప్రత్యేక మంగళ హారతులతో అమ్మవారికి పూజలు చేశారు.

## మోత్కూరు నుండి హైదరాబాద్‌కు నేరుగా బస్సు సౌకర్యం కల్పించాలి



**మోత్కూరు, జూలై 03 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు నుండి హైదరాబాద్ కు నేరుగా బస్సు సౌకర్యం కల్పించాలని మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి ఆయాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఈ మేరకు మోత్కూరు కు వచ్చిన యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు, సూర్యాపేట మహబూబాబాద్ నుండి వచ్చే ఆ డిపో నుంచే ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారని, తద్వారా ఈ ప్రాంత ప్రయాణికులు నివేద హైదరాబాద్ కు వెళ్లాలంటే త్రీవ ఇబ్బందులు పడుతున్నారని డి. ఎం. దృష్టికి తీసుకొచ్చారు. ఈ వినతి పై డి.ఎం.సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## సిపిఐ (ఎం) జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**- గుండు వెంకటనర్సు సిపిఎం మండల కార్యదర్శి**

**మోత్కూరు, జూలై 3 ( వార్త వేదిక సూర్య):** ఈ నెల 4,5,6, తేదీలలో భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీసాయి శ్రీనివాస పంక్షన్ హాల్ లో సిపిఐ (ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు జరుగుతున్నాయని,ఈ శిక్షణ తరగతులను. జయప్రదం చేయాలని , సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శుక్రవారం మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో పార్టీ ముఖ్య నాయకులకు ఆహ్వానాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాజకీయ శిక్షణా తరగతుల ప్రారంభకులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్ , పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య లు హాజరౌవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, మెండు శేఖర్ రెడ్డి, అరిగే సాలయ్య, కక్కేరేని నర్సయ్య, ఎలుగు పర్వతాలు,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన



**మోత్కూరు, జూలై 03 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్ట్ అధికారి కొండూరి సత్తయ్య ఆధ్వర్యంలో విత్తడం నుండి పెరగడం ( పర్యావరణం) అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఎం శ్యామల, జి శ్రీనివాసరావు, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం

**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**



**సంగారెడ్డి,వార్త వేదిక సూర్య జూన్ 3:** సదాశివపేట మండలం పొట్ పల్లి గ్రామం లో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమం లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు డప్పు చప్పుళ్ళతో నిర్మలా జగ్గారెడ్డి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం తో పేదల చిరకాల వాంఛ అయిన సొంతింటి కల నెరవేరుతుండటం సంతోషంగా ఉందన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణం శరవేగంగా కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ బిల్లుల మంజూరు లో ఎక్కడా జాప్యం లేకుండా నిర్మాణానికి అనుకూలంగా నిధులు విడుదల అవుతున్నాయన్నారు. ఇప్పటికే వందల సంఖ్య లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగాయని, ఇందిరమ్మ ఇంటికి ఇప్పటికీ దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు వెంటనే చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పొట్ పల్లి గ్రామ సర్పంచ్ గొల్ల రాములమ్మ లక్ష్మమ్మయ్య, కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ సిద్దన్న, మండల ప్రెసిడెంట్ ఒగ్గు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## శ్రీ గంగా దేవమ్మ తల్లి పండుగ మహోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే



**రామన్నపేట,జులై 3 (వార్త వేదిక సూర్య )** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ గంగదేవమ్మ తల్లి పండుగ మహోత్సవాలకు హాజరైన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించారు.

## రామన్నపేట - అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సును పునరుద్ధరించకపోతే ఆర్ఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**రామన్నపేట (వార్తా వేదిక సూర్య ) జూన్ 3**
రామన్నపేట--అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సును తక్షణమే పునరుద్ధరించి విద్యార్థుల రవాణా సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో నల్లగొండ ఆర్ఎం కార్యాలయాన్ని విద్యార్థులతో ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంతకాల సేకరణ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రామన్నపేట--అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సు నడవకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ రూట్ పరిధిలోని 9 గ్రామాలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు వివిధ విద్యాసంస్థల్లో చదువుకుంటున్నప్పటికీ, మండల కేంద్రానికి కనీస రవాణా సౌకర్యం లేక విద్యాభ్యాసానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు.

ప్రభుత్వ, ఆర్టీసీ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని విమర్శించారు. ప్రతిరోజూ ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి రావడంతో ఒక్కో విద్యార్థి రోజుకు సుమారు రూ. 100 వరకు ఖర్చు భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారంగా మారిందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆర్టీసీ బస్సు సేవలను




పునరుద్ధరించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆర్ఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని, బస్సు వచ్చేదాకా విద్యార్థుల పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ మండల నాయకులు తుర్కపల్లి లోకేష్ యాదవ్ ముకిడి ప్రవీణ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్





**మోత్కూరు, జూలై 03 ( వార్త వేదిక సూర్య):** గత నాలుగు రోజులుగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదనం అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి,, కే యాకూబ్ రెడ్డి , బి.ఆర్ ఎస్ మండల పట్టణ అధ్యక్షుడు పోన్నేబోయిన రమేష్, జంగ శ్రీను, కౌన్సిలర్లు కొండ శోభ సోంమల్లు,నల్ల మధు తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**